# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | ఆదివారం, | పేజీలు: 08
సంపుటి: 2 సంచిక: 276 | ఆగస్టు 11, 2024 | వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI





# హైదరాబాద్ లో జొయిటిస్ విస్తరణ

- ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి ప్రారంభం
- అమెరికాలో సీఎంతో భేటీ అయిన కంపెనీ ప్రతినిధులు

12 లో

**హైదరాబాద్**

: ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జొయిటిస్ (%శీవ్అం ×అఫ%.) కంపెనీ హైదరాబాద్?లో తమ కెపాబులిటీ సెంటర్ ను విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబరు నుంచి ఈ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. హైదరాబాద్‌లోని జొయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్? బాబుతో పాటు అధికారుల బృందంతో కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్‌లో తమ జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించే నిర్ణయాన్ని స్వాగతించారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని అన్నారు. హైదరాబాద్ ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్ గా తీర్చిదిద్దాలనే తమ ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. వందలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలో జోయిటిస్ రంగ ప్రవేశం హైదరాబాద్ కు మరింత గుర్తింపు తెస్తుందన్నారు. ఇండియాలో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్

## కొత్త అంగన్ వాడీ సెంటర్లను మంజూరు చేయండి

- కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసిన మంత్రి సీతక్క
- సానుకూలంగా స్పందించిన కేంద్రం

12 లో

**హైదరాబాద్ :**

ఏజెన్సీ ప్రాంతాల్లో కొత్త అంగన్ వాడి సెంటర్లను మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క విజ్ఞప్తి చేసారు. అంగన్ వాడి సెంటర్లలో మెరుగైన సేవలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక




## సకల చర్యలు చేపట్టండి

- జల విద్యుత్. ప్రాజెక్టుల్లో గరిష్ట ఉత్పత్తికి సకల చర్యలు చేపట్టండి
- థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో 17 రోజుల ఉత్పత్తికి సరిపడా బొగ్గుల నిల్వలు అందుబాటులో ఉండాలి
- అన్ని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నుంచి వారానికి ఒకసారి నివేదిక పంపండి
- చీఫ్ ఇంజనీర్లను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

12 లో



**హైదరాబాద్ :**

కృష్ణ, గోదావరి పరివాహక ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల్లో నమోదవుతున్న వర్షపాతాలను దృష్టిలో పెట్టుకొని జల విద్యుత్ కేంద్రాల్లో గరిష్ట ఉత్పత్తిని సాధించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని హైడల్ ప్రాజెక్టుల సీఈలను డిప్యూటీ

### ఇల్లు పీకి పందిరి వేసిన చందంగా ఉంది

# కేసిఆర్ నిర్వాకం

- కేసీఆర్ ను నమ్ముకుంటే ఉన్న ఇల్లు పాయె... గుడిసె పాయె ...
- తక్షణమే కేసీఆర్ సొంతం గ్రామం చింతమడక లో పర్యటించాలని అధికారులకు ఆదేశాలు
- బేషజాలకు పోకుండా చింతమడకలో ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేస్తాం
- తన దృష్టికి వచ్చిన వెంటనే పేదోళ్ల కష్టాలపై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

12 లో



## తెలంగాణకు స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ సహకారం

- బయోడిజైన్ రంగంలో నైపుణ్యాల అభివృద్ధి లక్ష్యం
- ప్రభుత్వంతో భాగస్వామ్యం.. శాటిలైట్ సెంటర్ పై ఆసక్తి
- ముఖ్యమంత్రి లేఖను అందించిన యూనివర్సిటీ బృందం

తరువాయి భాగం 12 లో

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు కాలిఫోర్నియాలోని స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీ ముందుకు వచ్చింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం

# అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు

హైదరాబాద్ :రాష్ట్రంలో అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డుల మంజూరీ ఉంటుందని మంత్రివర్గ ఉప సంఘం స్పష్టం చేసింది.అయితే అందుకు విధి విధానాలను పరిశీలిస్తున్నట్లు మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు నిర్ణయించారు.శనివారం ఉదయం రాష్ట్ర సచివాలయంలో కొత్త తెల్ల రేషన్ కార్డుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేసిన మంత్రివర్గ ఉప సంఘము సమావేశమై తెల్ల రేషన్ కార్డు మంజూరీ పై నిశితంగా చర్చించారు. మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖామంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉపసంఘము సభ్యులు రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి దామోదరరాజ నరసింహా,రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పౌర సరఫరాల కార్యదర్శి డి.యస్ చౌహన్, ఆరోగ్య శాఖా కార్యదర్శి చిరిస్తినాజ్ చొంగతి తదితరులు పాల్గొన్నారు.తెల్ల రేషన్ కార్డుకు గ్రామీణ ప్రాంతాలలో వార్షిక ఆదాయం లక్షన్నర కు లోపు ఆదాయం,మాగాణి 3.50 ఎకరాలు,చెలక 7.5 ఎకరాలు అదే పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రెండు లక్షలు మించకుండా ఉండాలన్న ప్రతిపాదన ఉపసంఘము ముందుకు వచ్చిందన్నారు.కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారెవరూ ఈ అవకాశం కోల్పోకోకుండా ఉండేలా లోతైన అధ్యయనం జరుపుతున్నామన్నారు.అందులో భాగంగా రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా అధికార,ప్రతిపక్షాలకు చెందిన ప్రజాప్రతినిధులందరి నుండి కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీలో వారి సలహాలు,సూచనలు తీసుకోనున్నట్లు ఉపసంఘము చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.తక్షణమే రాజ్యసభ, లోకసభ,శాసనసభ, శాసనమండలి సభ్యులందరికీ లేఖలు రాసి విధి విధినాలలో వారి నుండి సూచనలు తీసుకోవాలని పౌరసరఫరాల శాఖ కార్యదర్శి డి.యస్ చౌహన్ కు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. అంతే గాకుండా డాక్టర్ ఎన్.సి.సక్సేనా కమిషనర్ గా ఉన్న సక్సేనా కమిటీ సిఫారసులను కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీలో పరిగణనలోకి తీసుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కమిటీలో సుప్రీంకోర్టు స్పెషల్ కమిషనర్ హర్ష మందర్ సభ్యుడిగా ఉన్నారు.అంతే గాకుండా రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు దిగువ పేద మధ్యతరగతి ప్రజలకు మంజూరు చేసునున్న తెల్ల రేషన్ కార్డుల మంజూరీ విషయంలో అధికారుల బృందం ఇప్పటికే దేశంలోని మిగితా రాష్ట్రాలలో తెల్ల రేషన్ కార్డుల మంజూరీలో అవలంబిస్తున్న విధి విధానాలను అధ్యయనం చేసినట్లు ఆయన వెల్లడించారు. అయితే అదే సమయంలో అంతర్ రాష్ట్రాల నుండి తెలంగాణా కు వలస వచ్చిన వారికి అక్కడ ఇక్కడ రెండు చోట్లా తెల్లకార్డులు ఉన్నట్లు తేలిందని అటువంటి వారికి అక్కడో... ఇక్కడో అన్న అప్షన్ ఇవ్వాలనే ప్రతిపాదనపైఉప సంఘముచర్చించింది.ప్రస్తుతం రాష్ట్రంలో 89.96 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు.కాగా రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చిందే తడవుగా కొత్త తెల్ల రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఇవ్వడంతో పది లక్షల దరఖాస్తులు వచ్చాయా న్నారు.

# మొక్కలు నాటి పచ్చదనంను పెంపొందించాలి

-మండల ప్రత్యేకాధికారి వరదారెడ్డి




తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగస్టు 10:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బెజ్జంకి మండల ప్రత్యేకాధికారి కె. వరదారెడ్డి అన్నారు. మండలంలోని గుగ్గిళ్ల గ్రామంలో ఆయన శుక్రవారం రోజున పర్యటించి, నర్సరీని మరియు ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, విద్యార్థులతో పరిసరాల, వ్యక్తిగత శుభ్రత గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెట్లు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపట్టాలని, గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కె. వంశీధర్, కారోబార్ అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, ఉపాధ్యాయుల బృందం, అంగన్వాడీ టీచర్ భారతి, సత్తవ్వ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోర్తాడ్ లో మాజీ ఎంపీ పూలన్ దేవి జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 10 :నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో గల జాతీయ రహదారి ప్రక్కన మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎంపీ పులాన్ దేవి 60 వ జయంతి సందర్భంగా పూలన్ దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు అనంతరం దళిత సంక్షేమ సంఘం మోర్తాడ్ మండల అధ్యక్షులు ఎం రాజార మాట్లాడుతూ మాజీ పార్లమెంట్ సభ్యురాలు పూలన్ దేవి భూస్వాముల మీద తిరుగబడి. సమానత్వం కోరుకున్నదని అన్యాయాలు చేసిన దొరలను 20 మంది దొరలను ఊచకోత కోసిన మహారాణి పూలన్ దేవి అని స్త్రీలపై జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను రూపు మార్చడానికి అనేక కార్యక్రమాలు చేసిన.బందిపోటు మహారాణి ఉలన్ దేవియేనని ప్రతి మహిళా ఆమెను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి అన్నారు ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం నాయకులు డి.బాబురావు. మామిడి రవి,మామిడి గంగాధర్. లడ్డు. పులి శేఖర్.తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలి.

-డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలి.
-మనోహరాబాద్ మరియు తూప్రాన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్.






తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 10: జిల్లా ఎస్పీఉదయ్ కుమార్ మనోహరాబాద్, తూప్రాన్ పోలీస్ స్టేషన్ లను సందర్శించడంజరిగింది.ముందుగా పోలీసు సిబ్బంది నుండి వందనంస్వీకరించారు.అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.5%వా% అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలియజేసారు.వర్టికల్స్ వారీగా అధికారులు సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు.అనంతరం అధికారులు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పివెంకటే రెడ్డి,తూప్రాన్ సీఐ రంగ కృష్ణ ,మనోహరబాద్ ఎస్సై సుభాష్ గౌడ్,తూప్రాన్ ఎస్.ఐ శివానంద్, సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి పరిగి పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి రమేష్,అక్క ఇటీవల మరణించగా ఈరోజు వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించిన



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 11బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతీ కిరణ్ బూనేటి వారితోపాటు జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్ , ఆంజనేయులు , జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వెంకటయ్య , బిజెపి నాయకులు నరసింహ,అనిల్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది...

# చేర్యాల వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ కి ఘన సన్మానం.

-మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మఠం భద్రయ్య.



తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి ఆగస్టు(10) చేర్యాల వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డిని మన మద్దూరు మండల మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మఠం భద్రయ్య శనివారం రోజున ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల అధ్యక్షులు మేక మల్లేశం. జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి. మద్దూరు మండల ప్రధాన కార్యదర్శిఊట్ల శ్రీధర్ రెడ్డి. మద్దూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి తాళ్లపల్లి వీరేందర్ గౌడ్. గ్రామ శాఖ సీనియర్ నాయకులు కలకోటి హనుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# పురుగుల మందు తాగి వృద్ధుడి మృతి



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగస్టు 10 :మండలంలోని కల్లేపెల్లి గ్రామానికి చెందిన బొలిమల్ల నాంపల్లి (65) గత కొద్ది రోజులుగా మతిస్థిమితం సరిగా లేదు మరియు అనారోగ్యంతో ఒంటి నొప్పులతో బాధపడుతున్నాడు. శుక్రవారం ఉదయం కల్లేపెల్లి లోని అతని ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు వెంటనే కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ శనివారం ఉదయం మరణించడం జరిగింది. ఇతనికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుని భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించినట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

# రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న

-మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



హుస్నాబాద్, ఆగస్టు 10 (తెలంగాణ కెరటం ప్రతినిధి)హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, శనివారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగస్టు 10 :మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామ శివారులో గల మోయతుమ్మెద వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను బెజ్జంకి పోలీసులు పట్టుకున్నారు. అలాగే గాగిల్లాపూర్ కెనాల్ పక్కన గల ఇసుక డంపును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

# ట్యాంక్ లో పడి మృతి చెందిన వానరాలకు అంత్యక్రియలు



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగస్టు 10 :బెజ్జంకి మండల కేంద్రంలో గల సాయిబాబా ఆలయము వెనుక గల ట్యాంక్ లో పడి ఐదు వానరాలు మృతి చెందగా, శనివారం బెజ్జంకి మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య వాటిని బయటకు తీసి అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొనగం లక్ష్మీనారాయణ, బొనగం అంజయ్య, పూజారి యోగేంద్ర శర్మ, బాలయ్య, ప్రభాకర్, సాయిబాబా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వర జలాలతో అన్నపూర్ణ రిజర్వాయర్ ను నింపి, మండలంలోని చెరువులు, కాలువల ద్వారా నీరందించాలి



తెలంగాణ కెరటం బెజ్జంకి ప్రతినిధి ఆగస్టు 10 :బెజ్జంకి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, కాళేశ్వర జలాలతో అన్నపూర్ణ రిజర్వయర్ ను నింపి, కాలువల ద్వారా బెజ్జంకి మండలంలోని చెరువులు, కుంటలను నింపాలని ప్రభుత్వాన్ని కోరారు. వర్షాభావ పరిస్థితుల వల్ల మండలంలోని భూగర్భ జలాలు తగ్గాయని, చెరువులు, కుంటాలను నింపి భూగర్భ జలాలను పెంచాలని అన్నారు. మండలంలోని అందరూ రైతులకు రుణమాఫీ పూర్తీ స్థాయిలో కాలేదని, ఎరువులకు సైతం రైతులు క్యూలైన్లలో నిలుచునే పరిస్థితి వచ్చిందని, రైతు భరోసా నిధులు ఏమయ్యాయని, వరి నాట్లు వేసి, కలుపు దశకు వచ్చిన ఇంతవరకు రైతు భరోసా నిధులు మంజూరు చేయలేదని, కేసీఆర్ హయాంలో రైతును రాజు చేసేందుకు సాగునీరు, రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంటు, పంట కొనుగోళ్లు వంటి అనేక పథకాలు తీసుకొస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాలను తుంగలో తొక్కి, రైతుల నోట్లో మట్టికొట్టి అన్నదాతలను ఆగం చేసిందని ఇకనైనా అభివృద్ధి పై దృష్టి సారించి మండలంలోని వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు నడవలేని స్థితిలో ఉన్నాయని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, ఇకనైనా అభివృద్ధి పై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చు రాజయ్య, నాయకులు ముక్కిస తిరుపతిరెడ్డి, గుబిరే మల్లేశం, పట్టణ అధ్యక్షులు వంగల నరేష్, యూత్ విభాగం మండలాధ్యక్షులు బిగుళ్ల మోహన్, విద్యార్థి విభాగం నియోజకవర్గ ఉపాధ్యక్షులు బిగుల్ల దుర్గ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి పొట్లపెల్లి శివకృష్ణ, యూత్ నాయకులు బోనగిరి నవీన్, లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాన్ని ఎగురవేసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-హుస్నాబాద్ బిజేపీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ పిలుపు



హుస్నాబాద్, ఆగస్టు 10 (తెలంగాణ కెరటం ప్రతినిధి)హుస్నాబాద్ పట్టణంలోని ప్రతి పౌరుడి ఇంటిపై ఆగస్టు 15 వ తేదీ లోపు స్వచ్ఛందంగా జాతీయ జెండా ఎగుర వేసి దేశ స్వాతంత్ర్యము కోసం పోరాడిన మహానుభావులను గౌరవించాలని హుస్నాబాద్ పట్టణ బిజెపి అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ కోరారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహాన్ని శుద్ధి చేశారు. గాంధీ విగ్రహం తోపాటు ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. భారతదేశ అమృతోత్సవాలలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆదేశాలమేరకు, రాష్ట్ర, జిల్లా పార్టీల పిలుపు మేరకు హర్ ఘ ర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మన దేశ స్వాతంత్ర్యము కోసం పోరాడిన మహానుభావులను స్మరించుకుంటున్నామని తెలిపారు. బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు లక్కిరెడ్డి తిరుమల, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శంకర్ బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి తోట స్వరూప, పట్టణ ప్రధానకార్యదర్శి రాయకుంట చందు, ఉపాధ్యక్షులు భోగ మహేష్కర్, గాదాసు రాంప్రసాద్, కార్యదర్శి మల్లం ప్రశాంత్, బీజేవైఎం ప్రధానకార్యదర్శి సాయి, సీనియర్ నాయకులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి, వరయోగుల అనంతస్వామి, చెన్నబోయిన రవీందర్, బొడిగే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ.

-మెదక్ ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 10: మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. తొందర పోయిన బిక్షపతి 42 వేల రూపాయలు, ఆకుల సిద్ధిరాములు 11 రూపాయలు చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చల్మెడ మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, ఆకుల సిద్ధ రాములు, దొందర బోయిన మధు, కురబోయిన బిక్షపతి, బొమ్మల స్వామి, తదితరులు పాల్గొన్నారు. లబ్ధిదారులు ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,10 : కోరుట్ల పట్టణంలోని ఏసికొని గుట్ట ప్రాంతంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కృష్ణారావుకు వేద ఆశీర్వచనం అందజేసి, తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్ పుప్పాల ఉమాదేవీ, సీనియర్ నాయకులు పుప్పాల ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ముక్కెర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాల్కొండ ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం




తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 10 :నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలకేంద్రంలో గల ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్యులు, ఆస్పత్రి సబ్ యూనిట్ అధికారి సి. హెచ్. మురళి ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది బాల్కొండ పోచమ్మ వీధిలో ఇంటింటా సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు దోమల బారిన గురి కాకుండా ఉండేందుకై నీటి గుంతలలో, మురుగు కాల్వలలో, సీ.సీ. వద్ద గల ప్రాంతాలలో దోమల మందులు పిచికారి చేయించి స్ప్రే చేయించారు. అంతేకాకుండా ఆయిల్ బాల్ సైతంవేశారు. ఈ కార్యక్రమంలో జి.పి. కార్యదర్శి, వైద్య సిబ్బంది మేరమ్మ, ఆశ వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆదాయ సముపార్జన వైపు దృష్టి సారించాలి

**-మంత్రి పొన్నం ప్రభాకర్**



హుస్నాబాద్, ఆగస్టు10 (తెలంగాణ కెరటం ప్రతినిధి)రైతులు ఆదాయ సముపార్జన వైపు దృష్టి సారించిఆర్థికంగా పురోభివృద్ధి చెందాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్ మండలం రామవరం, మల్లంపల్లి గ్రామాల్లోని రైతు వేదికల్లో వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై నిర్వహించిన అవగాహన సదస్సుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు వాణిజ్య పంటలు సాగు చేయాలని, వ్యవసాయ అనుబంధ రంగాల వైపు మొగ్గు చూపాలని దిశా నిర్దేశం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు రుణమాఫీ చేశాం. ఇప్పటికే రూ.లక్ష నుంచి లక్షా యాభై వేల లోపు ఉన్న వారికి రుణమాఫీ జరిగింది. వచ్చే వారం రోజుల్లో రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేయుడం జరుగుతుందని చెప్పారు. గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ పథకం రాని వారు మండల ఆఫీస్ లో పిర్యాదు చేయాలని సూచించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు రూ.431.50 కోట్లు విడుదల చేసిందని పునరుద్ఘాటించారు.గౌరవెల్లి ప్రాజెక్ట్ ను పూర్తి చేసి రైతుల ముఖాల్లో ఆనందం చూడాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డీవో వి. రాంమూర్తి, రెవిన్యూ, వ్యవసాయ శాఖ తోపాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, రామవరం, మల్లంపల్లి రైతు వేదికల క్లష్టర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# స్వగ్రామమైన ఐతోల్ కు వచ్చిన సినిమా డైరెక్టర్ నాగ అశ్విన్.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 10):కల్కి సినిమా డైరెక్టర్ నాగ్ అశ్విన్ తన స్వగ్రామమైన నాగర్ కర్నూలు జిల్లా తాడూరు మండలం ఐతోల్ గ్రామానికి శనివారం విచ్చేశారు గ్రామంలోని పాఠశాలకు అదనపు గదుల నిర్మాణం కోసం 66 లక్షల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన అదనపు గదుల ప్రారంభానికి జిల్లా కలెక్టర్ ను, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ని ఆహ్వానించారు. సన్మానం పాఠశాల అదనపు గదులను జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం నాగ అశ్విన్ మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు పాఠశాలలో గదుల కొరత ఉందని దృష్టికి తెచ్చారని, వెంటనే తల్లిదండ్రుల సహకారంతో నిర్మాణం పనులుచేపట్టడంజరిగిందనితెలిపారు. స్వగ్రామానికి రావడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, తన వంతుగా గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని గ్రామ పెద్దలకు హామీ ఇచ్చారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పట్లోల సుధాకర్ రెడ్డి





తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్ట 10 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం డోవ్వూరు లోంక హనుమాన్ మందిర్ వద్ద జుజాల్ పూర్ గ్రామానికి చెందిన పట్లోళ్ల వెంకట్ రెడ్డి అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి పట్లోల సుధాకర్ రెడ్డి గ్రామస్తులుగోవింద్ రావు టీచర్, వెంకట్ రెడ్డి, అంజిరెడ్డి పిఎసిఎస్ ,మాధవ్ రెడ్డి,సుభాష్ రెడ్డి, జైపాల్ రెడ్డి,రాంరెడ్డి,విష్ణు రెడ్డి, నరేష్ రెడ్డి, నాగయ్య, నర్సింలు,సంగారెడ్డి, రూపసింగ్ గ్రామస్తులు ప్రజలు మరియు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొనడం జరిగింది..

# "రెక్టేలో జిల్లాకు గోల్డ్ మోడల్.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 10: మార్షల్ ఆర్ట్స్ కరాటే ఛాంపియన్షిప్ 2024ను హైదరాబాదులోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ పోటీలలో 30 దేశాల నుంచి సుమారు మూడు వేల మంది బ్లాక్ బెల్ట్ సాధించిన వారు పాల్గొన్నారు. దీనిలో జిల్లాకు చెందిన నామ నిత్యశ్రీ పాల్గొని గోల్డ్ మెడల్ సాధించారు. ఈ విధంగా మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆమెను అభినందించి సన్మానించారు. నిత్యశ్రీ గెలుపు పట్ల అభినందించారు. దీంతో జిల్లాకే ఎంతో గర్వకారణం అన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,10 : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కోరుట్ల పట్టణంలోని 13,వ వార్డుకు చెందిన పొతుగంటి గౌతమ్ గౌడ్ (కల్యాణ్), అనారోగ్యంతో మృతి చెందిన పొతుగంటి లింబద్రి గౌడ్, గుండెపోటుతో మరణించిన తోడేటి గంగారాజం గౌడ్, కోటగిరి నాగభూషణం తల్లి అనారోగ్యంతో మృతి చెందగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్నను దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 10:కొమురవెల్లి మల్లన్నను సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి శనివారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ఈఓ బాలాజీ, ప్రధాన అర్చకుడు మహాదేవుని మల్లికార్జున్ స్వాగతం పలుకగా అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపారు. ఆ తరువాత అడిషనల్ కలెక్టర్ కు శేష వస్త్రం తో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని ఇచ్చి దీవించారు. ఈ సందర్భంగా పర్యవేక్షకుడు సురేందర్ ఉన్నారు.

## మొక్కలు నాటిన కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు





తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్,10 : వనమాహోత్సవంలో భాగంగా శనివారం 15,వ వార్డు కౌన్సిలర్ ఆడెపు కమల మధు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కోరుట్ల పట్టణంలోని హాజీపూర కాలనీలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తోసిఫ్, ఆర్పీ శమిమ్, ఆశా వర్కర్ జ్యోతి, కమర్, హాసన్, బేగ్, జామతి ఇస్లాం హింద్ మహిళలు పాల్గొన్నారు.

## శ్రావణమాసం మోత్కుపల్లి భీమరాయుని దర్శించుకున్న జరిగింది



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 11దోమ మండల్ గుండాల గ్రామం శ్రావణమాసం సందర్భించుకొని తొలి శనివారం మోత్కుపల్లి బలబీమ సేన భీమరాయుని దర్శించుకున్న దోమ మండల్ గుండాల గ్రామవాసులు కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ రామ్ గోవర్ధన్ రెడ్డి రామ్ వెంకటమ్మ నరసింహారెడ్డి అన్ని పండు మోత్కుపల్లి బీమా రాయుని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది...

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మారుతి కిరణ్ బున్నిటి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 11బిజెపి కార్యకర్త మిద్దె హనుమంతు యాదవ్ కి శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతీ కిరణ్ బూనేటి ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గణపురం వెంకటయ్య , జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు , జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు , కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య , తదితరులు పాల్గొనడం జరిగింది...

## విద్యార్థిని సన్మానించిన యూత్ కాంగ్రెస్ సజ్జు,,




హుజురాబాద్ నియోజకవర్గం తెలంగాణ కెరటం ప్రతినిధి జమ్మికుంట పట్టణం, ఆగస్టు 10 ఇండో అమెరికన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరియు అమెజాన్ ఫుచర్ ఇంజనీర్ వారి నీతృత్వంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 30 ప్రభుత్వ పాఠశాల నుండి 80 విద్యార్థులను సెలెక్ట్ చేసి వారి నైపుణ్యాంలో జిల్లాస్థాయి కాంపిటేషన్ నిర్వహించగా డిజిటల్ క్లాసులు, కంప్యూటర్ స్కిల్స్, కోడింగ్, మ్యాస్, ఇంగ్లీష్, సోషల్ స్టడీస్, కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర డిపార్ట్మెంట్లకు సంబంధించి విభాగాలలో జమ్మికుంట ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థిని సనా ఖాన్ ఇందులో మొదటి బహుమతి పొందినందుకుగాను యూత్ కాంగ్రెస్ హుజరాబాద్ నియోజకవర్గ కార్యనిర్వాహక అధ్యక్షులు సజ్జాద్ మొహమ్మద్, జోరుక సాయి లు కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది.

## బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న మరణ హోమానికి నిరసనగా కొవ్వొత్తులతో నిరసన



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 10:బంగ్లాదేశ్ లో హిందూ దేవాలయాల కూల్చివేత తో పాటు హిందువులపై దాడులను నిరసిస్తూ శనివారం విహెచ్ పి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విహెచ్ పి నాయకులు మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న మారణ హోమానికి నిరసనగా చేర్యాల మండల కేంద్రంలో హిందువులంతా ఐక్యంగా ర్యాలి నిర్వహిండం జరిగిందన్నారు. బంగ్లాదేశ్ లో హిందువుల ఇళ్లలోకి చొరబడి వారి యొక్క మాన, ప్రాణాలను దోచుకుంటూ వారిని భయబ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఈ విషయంలో ఐక్యరాజ్య సమితి వెంటనే స్పందించి పరిస్థితిని చక్కదిద్దాలని దీనికి భారత ప్రధాని నరేంద్ర మోడీ చొరవ చూపాలని అన్నారు. వారికి మన దేశమంతా అండగా నిలవాలని అన్నారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్ లో మరణించిన హిందువులందరికి క్రొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పి సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలి.



తెలంగాణ కెరటం, ఆగస్టు 10, మందమర్రి ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలని ఆదివాసీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది భార్గవ్ ప్రభుత్వాన్ని కోరారు ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఆయన మాట్లాడుతూ అడవిని నమ్ముకొని ఎలాంటి కల్మషం లేని వ్యక్తులు ఆదివాసీలని పేర్కొన్నారు గత కొన్ని నీళ్లు గా ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధికి నోచుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక పథకాలను తీసుకువచ్చి నిరుద్యోగులకు సబ్సిడీ రుణాలు అందజేయాలని ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అప్పుడే ఆదివాసీల అభివృద్ధి సాధ్యపడుతుందని పేర్కొన్నారు . వన్ బై 70 చట్టం మందమర్రిలో అమల్లో ఉన్నప్పటికీ కొంతమంది రియాల్టర్లు దాన్ని నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు ఇప్పటికైనా ఆదివాసుల హక్కులను ప్రభుత్వం కాపాడాలని సూచించారు ఆదివాసీల హక్కుల కోసం నిరంతరం తాము పోరాటం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం పెద్దలు మద్ది రామచందర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో నాయకులు రాజకుమార్ అరుణ్ కుమార్ రాయమల్లు శ్రీధర్ భీమ్సేన్ ఆకాష్ కౌశిక్ లడ్డు మదన్ మల్లేష్ పేర్కొన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి భక్తుల ప్రత్యేక పూజలు..

**-సుధీర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున హాజరైన భక్తులు...**

**-ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలని పిలుపు..**




తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు10కోరిన కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా వెలిగొందుతున్నటువంటి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీస్వయంభు పామ్ బండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం శనివారం భక్తులతో కిటకిటలాడింది.శ్రావణమాసం మొదటి శనివారము షష్టి తిథి కలిసి రావడంతో శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారికి,శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతులమీదుగా అత్యంత వైభవపీతంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.పెద్ద ఎత్తున హాజరైన భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలని,భక్తులు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఆలయ నిర్మాణం పనులు 80శాతం పూర్తయ్యాయని స్వామివారి భక్తులు సహకరిస్తే త్వరలోనే విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని తెలిపారు.మరో కొండగట్టుగా దినదిన అభివృద్ధి చెందుతున్న పామ్ బండ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం అయి జన్మధాన్యం చేసుకోవాలన్నారు.ఈ పూజ కార్యక్రమంలో కరీంనగర్,సిద్ధిపేట,హుస్నాబాద్, హైదరాబాద్, మానకొండూర్, వరంగల్, పెద్దపల్లి సుధీర ప్రాంతాల నుండి భక్తులు షష్టి పూజలో పాల్గొన్నారు.

## సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ స్నేహితులుగా పెద్దన్న పాత్ర పోషించాలి.

**-ర్యాగింగ్ అనేది అత్యంత అమానుష చర్య.**
**-ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ చేస్తూ దోషులుగా నిలవద్దు.**
**-ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే కేసులు నమోదు చేస్తాం ర్యాగింగ్ నియంత్రణకు జిల్లా స్కూల్, కళాశాల యాజమాన్యం బాగస్వాములు కావాలి.**
**-జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 10:ర్యాగింగ్ నిరోధించడానికి ప్రతి కళాశాలలో జిల్లా పోలీస్ అధికారులచే విద్యార్థులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహిస్తాం జిల్లా ఎస్.పి ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్ ల్లు/ కళాశాలలలో ర్యాగింగ్ నియంత్రణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి పలు సూచనలు చేస్తూ పాఠశాలలో మరియు కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రతి కళాశాలలో ఒక ప్రత్యేక నోడల్ అధికారిని నియమించాలని విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో విద్యను అభ్యసించేలా ఏర్పాట్లను చేపట్టాలని తెలియజేశారు.ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ చేస్తూ దోషులుగా నిలవద్దని కోరారు. ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100 కు తెలియజేసి పోలీసు సహాయం పొందవచ్చు అన్నారు. అన్ని విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులు నిర్వహించాలని, యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను,సిబ్బందిని ఆదేశించడం జరిగినదని తెలిపినారు.యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను, నడవడికను గమనించాలని తెలిపినారు.ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు పిల్లలు తల్లిదండ్రులు మంచి పేరుప్రతిష్టలను తేవాలి అని కోరారు.విద్యార్థులు తమ భవిష్యత్‌ను నిర్మించడంలో కళాశాల క్యాపంస్ కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి విద్యార్థి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని కళాశాల విద్యార్థుల మధ్య స్నేహపూరిత వాతావరణం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సీనియర్లు,జూనియర్లు అని కాకుండా సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ స్నేహితులుగా పెద్దన్న పాత్ర పోషిస్తూ జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాలన్నారు. ర్యాగింగ్ అనేది అత్యంత అమానుష చర్యని, తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి విద్యార్థి లక్ష్యం కాదని ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుక్కుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారు,ఇలాంటి చర్యలకు పాల్పడి విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరారు. సరదాలకు వెళ్ళి కష్టాలను కొని తెచ్చుకోవద్దని,తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అలాగే కళాశాల యాజమాన్యంతో పాటు అధ్యాపకులు తరచూ కొత్తగా చేరిన విద్యార్థులను సంప్రదిస్తూ వారిలో ర్యాగింగ్ మహమ్మారిని వ్యతిరేకించే విధంగా ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందించాలి.ఎవరైనా కళాశాలల్లో ర్యాగింగ్ కు పాల్పడుతున్నట్లుగగాని, ర్యాగింగ్ గురివుతున్నట్లుగా విద్యార్థులకు అనిపిస్తే మౌనంగా ఉండకుండా తక్షణమే డయల్ 100 కి కానీ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712657888 సమాచారం అందించాలని ఎవరైనా ర్యాగింగ్ పాల్పడితే పోలీసులను ఎలా ఆశ్రయించాలి ఎలా అప్రమత్తంగావ్యవహరించాలి అనే దానిపై అవగాహన కల్పిస్తామని అన్నారు. అంతేకాకుండా పోలీస్ శాఖ ద్వారా అవగాహనా కార్యక్రమాలు చేపడతామని స్థానిక పోలీస్ స్టేషన్ అధికారులు సైతం ప్రతి కళాశాలలో విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తారని గోడ ప్రతుల ద్వారా ర్యాగింగ్ పాల్పడితే కలుగు నష్టాలను తెలియపరుస్తామని ఎస్పీ గారు తెలియజేశారు.ఎస్పీ విద్యార్థిని విద్యార్థులకు తెలియజేస్తూ ఎవరైనా ఆకతాయిలు పాఠశాలలో మరియు కళాశాలలో ర్యాగింగ్ కు పాల్పడితే యాంటీ ర్యాగింగ్ చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని తద్వారా వారి జీవితం అంధకారమయం అవుతుందని ఇతర ఏ కాలేజీలో కూడా వారికి అడ్మిషన్ లభించదని ఈ విషయాన్ని ప్రతి ఒక్క తల్లి తండ్రి గమనించి వారి పిల్లలకు తగు మార్గదర్శకాలను తెలియపరచాలని ఎస్పీ గారు కోరారు.ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే వెంటనే పోలీసువారికి డయల్ 100 కి లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712657888 అను నెంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు.

## పేదల పెన్నిటి ఆపద్బాంధవుడు భాస్కర్ గౌడ్





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 11:దోమ మండల్ ఐనాపూర్ గ్రామము లో మేకల భీమయ్య కుమారుడు మేకల నరేష్ అనారోగ్యం తో మరణించడం తో సమాజ సేవకులు భాస్కర్ గౌడ్ కుటుంబసభ్యులను పరమర్శించి మాజి సర్పంచ్ ఈడిగి యాదమ్మ జ్ఞాపకార్థం అంత్యక్రియలగురించి 5000 అర్థిక సహాయం అందిచారు భాస్కర్ గౌడ్ వెంబడి నల్ల సాయిలు , మేకల శ్రీను ఈడిగి సాయన్న, బుసాని బాలు పొట్ట అంజిలయ్య, బేగరి వెంకటయ్య, పరంగళ్ల నర్సిములు, నల్ల వెంకటయ్య, మేకల లక్ష్మయ్య, దానిగళ్ల బాబు, సరగళ్ల అనంతయ్య , బైండ్ల నర్సిములు, బుసాని పెద్ద వెంకటయ్య, పాల్గొన్నారు.

## హలో గౌడ ..చలో రవీంద్ర భారతి గౌడ సోదరులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి భారీ ఎత్తున తరలి రావాలి

**-జై గౌడ ఉద్యమం కల్లుగీత సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చెన్నంగారి మహేష్ గౌడ్.**



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు ఆగస్టు10:హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఆదివారం జరిగే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374 జయంతి ఉత్సవాలకు భారీ ఎత్తున గౌడ సోదరులు తరలిరావాలని జై గౌడ ఉద్యమం కలిగిట సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చెన్నంగారి మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు.సర్వాయి పాపన్న గౌడ్ గోల్కొండ కోటను ఏలిన మహావీరుడని ఆయన సేవలను కొనియాడారు.గత 17 సంవత్సరాలుగా జై గౌడ ఉద్యమం జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూడి రామారావు గౌడ్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు.జై గౌడ ఉద్యమం పోరాట ఫలితంగానే పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.గౌడ సోదరులందరూ భారీ ఎత్తున పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పదవి విరమణ చేసిన హెూంగార్డ్

**-కె. జీవన్ రెడ్డి నీ సిద్దిపేట సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో ఘనంగా వీడ్కోల కార్యక్రమం.లి**
**-శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలిలి**
**-సిద్దిపేట జిల్లాలో యం.టీ సెక్షన్లో డ్రైవర్‌గా సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన హెూంగార్డు కే. జీవన్ రెడ్డి, ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు**




తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి:ఈ సందర్భంగా అడిషనల్ ఏఆర్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో హెూంగార్డుగా యం. టీ సెక్షన్ డ్రైవర్ గా సుదీర్ఘంగా అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినాడని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పేర్కొన్నారు. ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన హెూంగార్డ్స్ సేవలు వినియోగించుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, ధరణి కుమార్, ఆర్ఎస్ఐ బాలకృష్ణ, ఏఆర్ కానిస్టేబుల్ ప్రవీణ్, జిల్లా హెూంగార్డు సంఘం అధ్యక్షులు నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఉదయ్ భాస్కర్, మరియు సహచర హెూంగార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత పోచమ్మ బోనాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందించిన ఆలయ కమిటీ సభ్యులు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 10):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని శ్రీ శ్రీ భ్రమరాంబ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే గ్రామ దేవత పోచమ్మ తల్లి బోనాల పండుగ మహెూత్సవ ఆహ్వాన పత్రికను దేవస్థానం కమిటీ సభ్యులు శనివారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పోకల శ్రీధర్, సతీష్, వెంకటేష్, కౌన్సిలర్ సునీత శ్రీనివాసరెడ్డి, చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.

## ఉద్యమాల ద్వారా సాధించిన విజయాలు పూర్వకాలం చేసి చరిత్రను నిలిపిన ఉద్యమకారులు.



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి11:ఒకపదవివస్తే ఐదుసంవత్సరాలు ఉంటుందేమో కానీ ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించిన ఉద్యమకారులు చరిత్రలో నిలిచిపోతారు. తెలంగాణ ఉద్యమకారులు టి యు వి రాష్ట్రవర్కింగ్ప్రెసిడెంట్ పోరాటాలరామన్నగుర్తుచేశారు.

1.తెలంగాణరాష్ట్రాన్నిసాధించాంపోరాటాల ద్వారా.

2.కార్మికులకు గుర్తించే విధంగా పోరాడిన అసంఘటిత రంగాన్ని భవన నిర్మాణ రంగాన్ని గుర్తింపు కార్డు ఇచ్చేదాకా పోరాడినాం.

3.ఎస్సీ రిజర్వేషన్ఏబిసిడినిసాధించిన పోరాటాల ద్వారా ఎస్సీలకు క్రిమిలేయర్ పద్ధతి ద్వారా అట్టడుగు వర్గాల ప్రజలకు పూర్తి న్యాయంజరుగుతుందని సుప్రీంకోర్టు ఈ విధానాన్న అమలుపరచినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్న పోరాటాల రామన్న.

నేను ఈ మూడు మూడు తెలంగాణ ఉద్యమం కార్మికులకు గుర్తించే విధానాన్ని అది భవన నిర్మాణకార్మికులు ఇతరకార్మికులు ఎస్సీరిజర్వేషన్ ఈ మూడు అంశాలపైనసుదీర్ఘమైనటువంటిపోరాటం చేశాను. 25 సంవత్సరాలు నుంచి నేను పూర్తి కాలం ఉదయంలో పాల్గొన్నాను అందుకే నా మనసు చాలా సంతోషంగా ఉంది ప్రజల తరపున పోరాడినందుకు ఉద్యమకారులకు రామన్న ధన్యవాదాలు తెలిపారు.

## వికారాబాద్ జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా గీత సెల్ నూతన కమిటీ నియామకం







తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 11:వికారాబాద్ బిజెపి ఓబీసీ మోర్చా గీత సెల్ నూతన కమిటీ నియమించడం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ఓబిసి గీతా సెల్ రాష్ట్ర కన్వీనర్ పటేల్ వెంకటేష్ గౌడ్ బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతీ కిరణ్ బూనేటి బిజెపి బిజెపి జిల్లా అధ్యక్షులు %ఎ% మాధవ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు గణపురం వెంకటయ్య పండు గౌడ్ పాల్గొన్నారు మారుతి కిరణ్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ గీత సెల్ రాష్ట్ర కోకన్వీనర్ తిరుమల కృష్ణ గౌడ్ , రంగుల కిరణ్ కుమార్ గౌడ్ రాష్ట్ర కోఆర్డినేటర్ వీరయ్య గౌడ్, వికారాబాద్ జిల్లా గీత సెల్ కన్వీనర్ వెంకటయ్య, బిజెపి నాయకులు సుదర్శన్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశవులు, జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్ ఆంజనేయులు, బీజేవైఎం పరిగి అసెంబ్లీ కోకన్వీనర్ మనోహర్ గౌడ్,తదితరులు పాల్గొనడం జరిగింది...

## శివ పంచాక్షరీ జప యజ్ఞం ముస్తాబైన కంగ్టి సిద్దేశ్వర ఆలయం!






తెలంగాణ కెరటం కంగ్టి : నారాయణఖేడ్ నియోజకవర్గం ఆగస్టు 10:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ కంగ్టి లోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం.. మినీ కాశీగా పేరొందిన కంగ్టి సిదేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం (ఆగస్ట్ 12) ఒక రోజు జరిగే శివ పంచాక్షరీ జప యజ్ఞం కార్యక్రమానికి ఘనంగా ముస్తాబైంది. ఈ ఉత్సాహంలో భాగంగా ఫసల్ వాది శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం మహేశ్వర శర్మ సిద్ధాంతి గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని కార్యక్రమ నిర్వాహకులు దారం సౌమ్య సంజయ్ కుమార్ తెలిపారు. శ్రావణ మాసంలో రెండో సోమవారం జరిగే శివ పంచాక్షరీ జప యజ్ఞం నిర్వహించటం కోసం ఇప్పటికే ప్రాంగణంలో జప యజ్ఞశాల సిద్ధం చేసినట్టు ఆయన తెలిపారు. సోమవారం నిర్వహించే శివ పంచాక్షరి జప యజ్ఞం వేడుకలకు ఇప్పటికే ఆలయం లోపల మామిడి, అరటి తోరణాలతో అలంకరణ చూడముచ్చటగా ఏర్పాటు చేశారు. జప యజ్ఞానికి శివ భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని అంచనావేస్తున్నారు. అలాగే, వర్షాకాలం కావటంతో భక్తులకు ఇబ్బంది లేకుండా ఉండేలా ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున పందిళ్లను ఇప్పటికే సిద్ధం చేశారు. శివ పంచాక్షరి జప యజ్ఞం సోమవారం ఉదయం 10:08 గంటలకు ఉత్సవాలు ప్రారంభించి, వివిధ సంగీత రాగాలతో శివ పంచాక్షరి జపం , శివనామృతం , మహా హారతి , తీర్థప్రసాద వితరణ తదుపరి అన్న ప్రసాద వితరణ ఉండనున్నట్టు నిర్వాహకులు సౌమ్య సంజయ్ కుమార్ తెలిపారు. కావున భక్తులు అందరూ విచ్చేసి స్వామి వారి తీర్థ ప్రసాదలు స్వీకరించి ఆశీస్సులు పొందగలరాని ఆయన పేర్కొన్నారు.


## దర్శకుడు నాగ్ అశ్విన్ సేవలు ప్రశంసనీయం.

**-కల్కి సినిమా దర్శకుడు నాగ అశ్విన్ తో కలిసి పాఠశాల అదనపు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి.**





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 10):నాగర్ కర్నూల్ పరిధిలోని తాడూరు మండలం ఐటెల్ గ్రామంలో కల్కి సినిమా దర్శకుడు నాగ్ అశ్విన్ తో కలిసి గ్రామ పాఠశాలలో నిర్మించిన ఆదరణపు గదులను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్వర్రెడ్డి కలెక్టర్ తో కలిసి ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి భారతదేశ పేరును కల్కి సినిమా ద్వారా ప్రపంచవ్యాప్తంగా చాటిన ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్ మన నాగర్ కర్నూల్ వారు కావడం ఎంతో గర్వకారణం అని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు.తాడూరు మండలంలోని తన స్వగ్రామం ఐతోల్ పాఠశాలలో నాగ్ అశ్విన్ సొంత డబ్బులతో నిర్మించిన అదనపు గదులను జిల్లా కలెక్టర్ సంతోష్,డైరెక్టర్ నాగ్ అశ్విన్ తో కలిసి నాగర్ ఎమ్మెల్యే కే రాజేష్ రెడ్డి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చిన్న పల్లెటూరు నుంచి ప్రపంచానికి తన శక్తిని నిరూపించిన నాగ్ అశ్విన్ ని యువత,విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. సొంత ఊరికి సేవ చేయాలని భావిస్తున్న నాగ్ అశ్విన్,ఆయన కుటుంబీకులు అభినందనీయులు అన్నారు.ఆర్థికంగా స్థోమత కలిగిన వ్యక్తులు సేవా భావాన్ని అలవాటుగాచేసుకోవాలన్నారు.



## మల్లేష్ పటేల్ ను పరామర్శించిన మారుతి కిరణ్ బూనేటి

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 11:పూడూరు







గ్రామంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సెంట్రల్ పిలిం సెన్సార్ బోర్డు మెంబర్ మల్లేష్ పటేల్ తండ్రిగా ఇటీవల మరణించగా ఈరోజు వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించిన బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతీ కిరణ్ బూనేటిఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిజెపి ఓ బి సి కన్వీనర్ వెంకటయ్య , జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్ , బిజెపి నాయకులు నరసింహ అనిల్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబానికి 2,50,000 ఎల్ఓసి అందజేత.

**-మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 10:మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన అవుసుల నరసింహ చారి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా అతనికి వైద్య చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్వోసీని మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా అందజేశారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ వారి కుటుంబాలను ఆదుకుంటున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, హనుమంతరావులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జెల్లా రజిత లక్ష్మణ్ గౌడ్,వెంకట స్వామి గౌడ్, వెంకట్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# 66 లక్షల వ్యయంతో ప్రభుత్వం పాఠశాలకు నిర్మించిన ప్రముఖ డైరెక్టర్ నాగ్ అశ్విన్.

**-నాగ అశ్విన్ ను అభినందించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.**





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 10):జీవితంలో ఎంత ఎత్తు ఎదిగినా పుట్టిన ఊరు, కన్నతల్లిని ఎప్పటికీ మరచిపోకూడదని, కన్నతల్లితో సమానమైన సొంత గ్రామంతో అనుబంధం పేగు బంధం లాంటిది అలాంటి సొంత ఊరి పాఠశాల గ్రామ అభివృద్ధికై ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి లు అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలంలోని ఐతోల్ గ్రామంలో కల్కి సినిమా డైరెక్టర్ నాగ్ అశ్విన్ సొంత గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 66 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన 4 అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగిన జన్మనిచ్చిన గ్రామాన్ని జీవితాన్నిచ్చిన పాఠశాలను ఏ ఒక్కరూ మర్చిపోకూడదని, అందుకు సహాయం చేసి అభివృద్ధి పరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని తెలిపారు. కల్కి సినిమాతో ప్రపంచ స్థాయిలో పేరు గాంచి ఉన్నతమైన స్థానంలో ఉంటూ సొంత గ్రామంలోని పాఠశాలకు ఆర్థిక సాయంఅందించినందుకు ఆయనకు అభినందనలు తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఉ న్నత స్థాయిలో తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. పాఠశాలకు అవసరమైన మరుగుదొడ్లు మౌలిక వసతులను దాతల సహాయంతో పూర్తి చేస్తామని తెలిపారు. పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత స్థానంలో రాణించేలా నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయుల కృషి చేయాలని కోరారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయస్సులోనే కల్కి సినిమాతో ప్రపంచ స్థాయికి ఎదిగిన నాగ్ అశ్విన్ మన నాగర్ కర్నూల్ వాసి కావడం మనందరికీ ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. ప్రపంచ స్థాయికి ఎదిగిన జన్మనిచ్చిన గ్రామాన్ని మర్చిపోకుండా పాఠశాలకు అవసరమైన అదనపు గదులను నిర్మించడం అభినందనీయమన్నారు. గ్రామ అభివృద్ధికి పాటుపడేలా కృషి చేస్తున్న డైరెక్టర్ నాగ్ అశ్విన్ ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానంలో వివిధ హోదాల్లో ఉన్న వారందరూ ప్రభుత్వ పాఠశాలలకు, ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. కల్కి డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ తల్లిదండ్రుల కోరిక మేరకు గ్రామ పాఠశాలలో ఉన్న సమస్యను పరిష్కరించేందుకు తన వంతుగా సహాయ సహకారాలు అందించడం జరిగిందని, గ్రామంలో గుడి బడిని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అదేవిధంగా విద్యార్థులు ఉన్నత స్థానంలో రాణించేలా గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చేలా చదివి డైరెక్టర్లుగా యాక్టర్లు, డాక్టర్లు లాయర్లు కావాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. వచ్చే సంవత్సరం నాటికి పాఠశాలలోని అన్ని మౌలిక వసతులు కల్పించి ఆదర్శవంతమైన పాఠశాలను తీర్చిదిద్దుతానని నాగ్ అశ్విన్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. గ్రామంలో ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చదివించాలని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాగ్ అశ్విన్ తల్లి జయంత్ రెడ్డి, తండ్రి జయరామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఇందుమతి, కుటుంబ సభ్యులు కృష్ణారెడ్డి, రామ్ రెడ్డి, నరసింహారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# బూరుగుపల్లి ఓపెన్ స్కూల్ లో అడ్మిషన్లు ప్రారంభం.

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు:ఓపెన్ స్కూల్ లో పదవ తరగతి,ఇంటర్మీడియట్ చదవాలనుకునే వారి కోసం 2024-25 సంవత్సరమునకు గాను టి ఓ ఎస్ ఎస్ అడ్మిషన్ ప్రక్రియ



ఈ నెల 8 వ తేదీ నుంచి సెప్టెంబర్ 8వ తేది వరకు కొనసాగుతుందని, రెగ్యులర్ పాఠశాలలో చదువుకోలేని వారు ఈ అవ కాశాన్ని ఉపయోగించుకోవాలని మెదక్ జిల్లా హవేలిఘనపూర్ మండలం బూరుగుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సెంటర్ కో ఆర్డినేటర్ నాగులు, మీరా అసిస్టెంట్ కో ఆర్డినేటర్ లక్ష్మీకాంతం తెలియపరిచారు. అడ్మిషన్ పొందిన వారికి అక్టోబర్ 2024 నుండి ప్రత్యక్ష తరగతులు నిర్వహించబడునని మరిన్ని వివరాలకు జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాల బూరుగుపల్లి లోని కో ఆర్డినేటర్,అసిస్టెంట్ కో ఆర్డినేటర్లను సంప్రదించాలని 9490242898 ఫోన్ చేసి తెలుసుకోవాలన్నారు.

## బాధిత కుటుంబానికి లయన్స్ క్లబ్ సహాయం




తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి ఆగస్టు 10:చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన కనకరాజు క్యాన్సర్ తో మృతి చెందగా ఆ కుటుంభ సభ్యులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్బంగా క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్" దీపాంజలి మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న వారికి ఎంతో కొంత సహాయాన్ని అందించడంలో లయన్స్ ముందుంటారని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలనుండి క్లబ్ ఎంతో మందికి చేయూత నిచ్చిందని సూచించారు. సహాయం ఇచ్చిన వారిలో లయన్స్ తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ పట్టణంలోని హర్గర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు.



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 10:మెదక్ పట్టణం లోని గాంధీనగర్లో హర్గర్ తిరంగ కార్యక్రమములో బాగంగా మహాత్మాగాంధీ విగ్రహాన్ని శుభ్రమ్ చేసిపులమాలవేయడం జరిగింది. ఇకార్యక్రమంలో పట్టన అద్యక్షుడు నాయిని ప్రసాద్ ప్రదానకార్యదర్శి ఆకుల రాము, కోశాదికారి బెజుగం విట్టలేష్, జిల్లా నాయకుడు లోకేష్, కిసాన్ మోర్చా పట్టణ అద్యక్షుడు వెల్దుర్తి సత్యనారాయణ, దళితమోర్చ జిల్లా ప్రదాన కార్యదర్శి వరప్రసాద్, బుద్ది ఆంజనేయులు,బూత్ అద్యక్షుడు ప్రవీణ్,సన్నీ, రాహుల్, సాయిగణేష్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమానికి వంద ఏండ్లు సేవాదళ్ నాయకులు బొల్లి స్వామి





తెలంగాణ కెరటం ఆగష్టు 10 దర్మపురి నియ్జెజక వర్గ ప్రతినిది :వంద సంవత్సరాల క్రితం మహాత్మ గాంది అద్వర్యంలో చేపట్టినా క్విట్ ఇండియా ఉద్యమానికి వంద సంవత్సరాలని పెద్దపెల్లి జిల్లా కాంగ్రెష్ పార్టీ సేవదళ్ అద్యక్షులు బొల్లి స్వామి అన్నారు శనివారం జగిత్యాల జిల్లా దర్మపురి నియ్జెజక వర్గం దర్మారం మండల కేంద్రంలో పత్రిక సమవేశంలో ఆయన మాట్లాడుతు క్విట్ ఇండియా ఉద్యమానికి వంద సంవత్సరాలు నిండినా సందర్బంగా హైదరాబాద్ గాంది భవన్ నుండి అసెంబ్లీ గన్ పార్కు అమరవీరుల స్తూపం వరకు రాష్ట్ర కాంగ్రెష్ పార్టీ సేవదళ్ అద్యక్షులు మిద్దెల జితెందర్ రాష్ట్ర కార్యదర్శి సద్గునరావు అద్వర్యంలో ర్యాలీ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా మరియు ఇంచార్జిగా మాజీ ఎంఎల్ఏ జెగ్గారెడ్డి పాల్గోన్నట్లు తెలిపారు అనంతరం పెద్దపెల్లి కాంగ్రెష్ పార్టీ సేవాదళ్ అద్యక్షులు బొల్లి స్వామి మాట్లాడుతు దేశానికి క్విట్ ఇండియా ఉద్యమం జాతిపితా మహాత్మ గాందీజీ అద్వర్యంలో ఉప్పెనాలా ఎగసిపడి బ్రిటీష వారిపై ప్రజలు వెతిరేకంగా పోరాటం చేసినారు దాని ఫలితమే ఆనాటి వారిత్యాగపలితమే నేడు మనం అనుభవిస్తున్నా స్వాతంత్రం ఆనాడు మహాత్మ గాందీజీ శాంతియుతంగా అహింస పద్దతిలో అంత పెద్ద ఉద్యమం నడివి స్వాతంత్రం సాదించారని నేడు యువత అదె పద్దతిలో గాందిజీ చూపిన అహింస మార్గంలో లక్ష్యాలను సాదించాలని నేటి యువత మహాత్మగాందిజీ చూపినా అహింస శాంతియుత పద్దతిలో సమజానికి దేశానికి సేవ చేసి దేశఅబివృద్దికి పాటుపడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెష్ పార్టీ సేవదళ్ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు

# తరం వెళ్ళిపోతున్నది..!



ఆ ప్రేమ... కనుమరుగై పోతున్నది..!! తరం వెళ్ళిపోతుంది. ప్రేమగల పెద్దరికం కనుమరుగైపోతుంది. బహుదూరపు బాటసారి పైన ముగిస్తున్నది. జ్ఞాపకాల మూటా వదిలి బాట పట్టిపోతుంది. తెల్లని వస్త్రధారణతో స్వచ్ఛమైన మనసుతో, మధురమైన ప్రేమతో, అందరి పట్ల అనురాగంతో విలువతో కూడిన బ్రతుకును సాగించిన... మన ముందు తరం తిన్నగా చేజారిపోతున్నది. వయోభారంతో మనల్ని వదిలిపోతుంది. ఉందాతనపు మీసాకట్టు.. రాజహాసపు పంచ కట్టు.. పుట్టకో తీరు మార్చని మాటకట్టు... శ్రమనే నమ్ముకుని ఎక్కిన బ్రతుకును మెట్టు... తల తెగిన తప్పని నీతి ఒట్టు... ఇబ్బందులు ఎన్ని ఎదురైనా ఇప్పని గుట్టు... ఇలా నిజాయితీకి మారుపేరుగా నిలిచిన... ఒకనాటి మన పెద్ద తరం క్రమంగా కనుమరుగవుతుంటే... హృదయం బరువెక్కుతుంది.. మనసు మగబోతుంది. కంటనీరు కారుతుంది. ఆర్థిక ఇబ్బందులు, ఉన్న.. కష్టాలు ఎన్ని చుట్టుముట్టిన.. సమస్యలు ఎన్ని ఎదురైనా.. అందరూ సమరస్యంగా.. కలిసిమెలిసి.. ఒకరి కష్టాన్ని ఒకరు పంచుకునేవారు. ఒకరి ఒకరు సహకరించుకునేవారు. అందరికోసం ఒకరు ఒకరికోసం అందరూ.. ఆ తరం కనుమరుగవుతుంది.

# లక్ష్మీ నగర్ కాలనీ ఓల్డ్ ఆల్వాల్ లో డ్రైనేజీ లైన్ లీక్.

**-వెంటనే మరమ్మత్తులు చేస్తామన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 10:శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ ఓల్డ్ అల్వాల్ లో డ్రైనేజ్ లైన్ పాతది ఆయి మ్యాన్ హెూల్ నుండీ లీక్ అయి రోడ్ అంత పారుతా ఉంది. కాలనీ లో రెండు,మూడు రోజులకు ఒక సారి ఇలానే ఆవుచున్నది. గతంలో మన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నకి తెలియ చేసాము. కాలనీ తరపున వినతి పత్రం అందజేశాము .మైనంపల్లి హన్మంతరావు స్పందించి జలమండలి అధికారులచే సర్వే చేయించి ఏస్టు మెషన్ చేయించారు. దాని రిపోర్ట్ సైనిక్ పురి జలమండలి అధికారులు మంజూరి కొరకు యం.డి జలమండలి అధికారి కైరతాబాద్ చె శనివారం ఫోన్ లోమాట్లాడి మంజూరి చేయవలసింది గా విజ్ఞప్తి చేసిరి. ఎండి అశోక్ రెడ్డి, స్పందించి మంజూరి చేస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సెక్రటరీ శ్రీకాంత్ రావు, సాయిరాం గౌడ్, నారాయణ, మధుకర్,అనిల్,మహేందర్, సీనియర్లు నరహరి రావు, జైపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన ముదిరాజ్ సంఘ నాయకులు



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి ఆగస్టు10:హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ముదిరాజుల సమగ్ర కుల సంఘ భవన సముదాయానికి 5 ఎకరాల స్థలం కేటాయించాలని నియోజక వర్గ ముదిరాజు కుల సంఘ నాయకులు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ను కలిశారు. కొత్తకొండ దేవస్థానములో మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. నియోజక వర్గములో పెద్ద సామాజిక వర్గమైన ముదిరాజుల అవసరాల కోసం, అభివృద్ధి కోసం ఆదరణ చూపాలని కోరారు. పోతారం గ్రామ శివారులో సర్వే నంబర్ 54 లో గల 5 ఎకరాల ప్రభుత్వ భూమిని సంఘ భవన సముదాయానికి కేటాయించాలని గత ప్రభుత్వ హాయములోనే ప్రతిపాదనలు పంపడమైనది. ఎన్నికల కోడ్ తదితర కారణాల వల్ల కేటాయింపు జరుగక పెండింగులో ఉంది. ముదిరాజ్ విద్యార్థుల వసతి గృహం, చేపల మార్కెటింగ్, కల్యాణ మండపం, పెద్దమ్మ గుడితో కూడిన సమగ్ర ముదిరాజు సంఘ భవన సముదాయానికి కేటాయించాలని కోరారు. మంత్రి వర్యులు స్థల కేటాయింపులో చొరవ చూపాలని, తదంతరం సంఘ భవనానికి కావాల్సిన నిధులు కేటాయించాలని సంఘ నాయకులు విన్నవించగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, సిద్దిపేట జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పని జరిగేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. నియోజక వర్గములో ముదిరాజుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని, గత మాసములో కూడా హుస్నాబాద్ పట్టణ ముదిరాజు భవన రీడింగ్ రూమ్ నిర్మాణానికి 50 లక్షలు మంజూరు చేయించానని అన్నారు. నియోజక వర్గంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘ భవనాలకు కూడా నిధులు కేటాయిస్తానన్నారు. మంత్రి హామీ పట్ల నాయకులు హర్షాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమములో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్, పెంద్యాల ఐలయ్య, పొన్నబోయిన శ్రీనివాస్, పొన్నం మల్లయ్య, దొంతరబోయిన శ్రీనివాస్, జనవేణి శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ వేముల శ్రీనివాస్, గట్టు ప్రశాంత్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కాశ బోయిన రవి, పులికాసి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ విప్ అడ్లూరి దంపతుల పెళ్లిరోజు వేడుకలు



తెలంగాణ కెరటం ఆగష్టు 10: దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ దర్మపురి ఎంఎల్ఏ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దంపతులు పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. దంపతులకు ఘజామల వేసి, పుష్ప గుచ్చం అందజేసి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, వెల్గటూర్ మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పీకర్ ఓం బిర్లను కలిసిన ఎంపీ సురేష్ షెట్కార్.

**-టీపీసీసి అధికార ప్రతినిధి పల్లె రామచందర్ గౌడ్.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 10:ఢిల్లీలో పార్లమెంటు స్పీకర్ ఓం బిర్లాను జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రతిపక్షం తరఫున మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంటులో తనకు మాట్లాడేందుకు అధిక సమయాన్ని కేటాయించాలని షట్కార్ స్పీకర్ను కోరారు. ఈ సందర్భంగా స్పీకర్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ తెలిపారు. జహీరాబాద్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆయన కోరినట్లు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి ఆగష్టు 10:సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన చెవిటి సోని గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మరణించింది. విషయం తెలుసుకున్న ఫాక్స్ వైస్ చైర్మన్ కమ్మరి బాల్ రాజు చెవిటి సోని యొక్క కుటుంబ పరిస్థితులను మాజీ ఎంపీపీ తాండ పాండు గౌడ్,మాజీ జడ్పిటిసి మంగమ్మ రాంచంద్రం లకు తెలపగా వారు తక్షణమే స్పందించి సోని కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ధనలక్ష్మి కృష్ణ, నాయకులుబాల్ నర్సయ్య,పర్శరాములు,కృష్ణ,శ్రీను,తదితరులు ఉన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించాలి.

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి ఆగస్టు 10: మెదక్ కలెక్టర్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ రాహుల్ రాజ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రభుత్వ పథకాలాలతో శకటాలను ఏర్పాటు చేయనున్నారు. ఆరోజు అధికారులందరూ తప్పనిసరిగా విధులకు హాజరుకావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ‘అగ్నివీర్’పై భారత నేవీ చీఫ్ ప్రశంసల జల్లు

భువనేశ్వర్: అగ్నివీర్ పథకం దిగ్విజయంగా ముందుకు సాగుతుందని భారత నేవీ చీఫ్ ఆడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠీ వెల్లడించారు. శుక్రవారం ఒడిశాలోని ఐఎన్ఎస్ చిలుకలో అగ్నివీర్ నాల్గవ బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మొదటి మూడు బ్యాచ్‌ల్లో 2,500 మంది శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరారని తెలిపారు. 2022లో అగ్నివీర్ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఆ సమయంలో తాను చీఫ్ ఆఫ్ పర్సనల్‌గా విధులు నిర్వహించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ నాలుగో బ్యాచ్‌లో మొత్తం 1,429 మంది అగ్నివీరులున్నారని తెలిపారు. వారిలో 300 మంది మహిళలు ఉన్నారన్నారు. అగ్నివీరుల తొలి బ్యాచ్‌లో కనిపించిన ఉత్సాహం, ప్రేరణ, విశ్వాసం అంతా ఈ బ్యాచ్‌లో సైతం సుస్పష్టమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఒడిశాలోని ఐఎన్ఎస్ చిలుకలో నిర్వహించిన 16 వారాల కఠోర శిక్షణా కార్యక్రమాన్ని వారు పూర్తి చేసుకున్నారు. సాయుధ దళాల్లోకి యువతను ప్రోత్సహించేందుకు అగ్నివీరు పథకం తీసుకు రావాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. అందులోభాగంగా 2022, జూన్‌లో ఈ అగ్నివీర్ పథకాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఈ పథకంలో చేరిన వారిని అగ్నివీరులుగా పేర్కొంటారు. ఈ పథకానికి ఎంపికైన వారి సేవలను నాలుగు ఏళ్ల పాటు సాయుధ దళాల్లో వినియోగించుకోనున్నారు. ఆ కాలం పూర్తయిన తర్వాత.. వారిలోని 25 శాతం మంది అగ్నివీరులు భారత సాయుధ దళాలలో కనీసం 15 సంవత్సరాల పాటు సాధారణ కేడర్‌లో పని చేస్తారు.

# కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయ్..

కోవిడ్–19 కేసులపై ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆందోళన వ్యక్తం చేసింది. కొన్నివారాలుగా 84 దేశాల్లో కరోనా కేసుల సంఖ్య పెరుగుతోందని హెచ్చరించింది. కొవిడ్ ప్రభావం తగ్గిందని విశ్వసిస్తే అది తప్పని.. దీనిపై పునరాలోచన చేయాలని సూచించింది. తీవ్రత ఎక్కువగా ఉండే వేరియంట్లు పెరిగే ప్రమాదం ఉందని తెలిపింది. “కోవిడ్ ఇప్పటికీ మనతోనే ఉంది” అని డబ్ల్యూహెచ్ఓ డాక్టర్ మరాయ వాన్ ఖెరో?వ్ మీడియాతో అన్నారు. 84 దేశాల నుంచి వచ్చిన డేటా ఆధారంగా కరోనా (%వాూ=ూ–జశీఎ%–2) పాజిటివ్ కేసులో పెరిగాయని తెలిపారు. ఇటీవలి కాలంలో సీజన్ తో సంబంధంలేకుండా కేసులు పెరుగుతున్నాయని అన్నారు. వేసవిలో కరోనా వైరస్ చాలా వరకు వ్యాపించిందని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. పారిస్ ఒలింపిక్స్ లో కనీసం 40 మంది అథ్లెట్లు కరోనా లేదా ఇతర శ్వాసకోశ వ్యాధుల బారిన పడ్డారని తెలిపింది. డబ్ల్యూహెచ్ఓ డేటా ప్రకారం అమెరికా, యూరప్, పశ్చిమ పసిఫిక్‌లో కొత్త ఇన్ఫెక్షన్‌లు నమోదయ్యాయి. ప్రస్తుతం ఉన్న దానికంటే 2 నుంచి 20 రేట్లు ఎక్కువగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తుంది. వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల ప్రమాదాన్ని తగ్గించగలమని డాక్టర్లు సూచించారు. పదోన్నతి పొందారు. గత 12–18 నెలల్లో వ్యాక్సిన్‌ల లభ్యత గణనీయంగా తగ్గిందని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. వ్యాక్సిన్‌ల ఉత్పత్తిదారుల సంఖ్య కూడా తగ్గిందని వెల్లడించింది. కోవిడ్ వ్యాక్సిన్ల మార్కెట్ ఉందని.. టీకాల ఉత్పత్తి పెంచాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొంది

# పెద్దపేగు క్యాన్సర్‌కు జన్యు మూలాలు

లండన్: పెద్దపేగు క్యాన్సర్‌కు సంబంధించిన సమగ్ర జన్యు మూలాలను బ్రిటన్ శాస్త్రవేత్తలు వెలుగులోకి తెచ్చారు. ఈ వ్యాధికి సరికొత్త చికిత్స మార్గాలను కనుగొనడానికి ఇది వీలు కల్పిస్తుందని వారు తెలిపారు. శరీరంలోని కణాల్లో సంభవించే జన్యు వైరుధ్యాలు.. క్యాన్సర్‌కు కొంతమేర కారణమవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అనేక మంది ప్రాణాలను బలితీసుకుంటున్న పెద్దపేగు క్యాన్సర్‌తో ముడిపడిన జన్యు మార్పుల గురించి శాస్త్రవేత్తలకు ప్రస్తుతం పూర్తిస్థాయి అవగాహన లేదు. ఈ నేపథ్యంలో ‘జీనోమ్స్ ప్రాజెక్టు’లోని 2,023 పేగు క్యాన్సర్ కేసులకు సంబంధించిన డేటాను వినియోగించి బ్రిటన్ పరిశోధకులు విశ్లేషణలు సాగించారు. పెద్దపేగు క్యాన్సర్‌కు దారితీసే కొన్ని జన్యులోపాలను వారు కొత్తగా గుర్తించారు. మొత్తంమీద 250కిపైగా జన్యువులు ఈ వ్యాధిలో కీలక పాత్ర పోషిస్తాయని తేల్చారు. అలాగే ఈ వ్యాధికి సంబంధించిన కొన్ని ఉప రకాలనూ కనుగొన్నారు. ఇవి చికిత్సలకు భిన్నరకాలుగా స్పందిస్తాయని తేల్చారు. రుగ్మత వ్యాప్తి తీరుపై కొత్త అంశాలను తెలుసుకోవడానికి శాస్త్రవేత్తలకు ఈ పరిశోధన వీలు కల్పిస్తుందని తెలిపారు. ఆయా జన్యు ఉత్పరివర్తనలను లక్ష్యంగా చేసుకొని మరింత సమర్థ చికిత్సలను రూపొందించడానికీ మార్గం సుగమమవుతుందని వివరించారు.



# గాజాపై ఇజ్రాయెల్ దాడి..

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ టైంలో గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. గాజాలోని అల్ సహాబా ప్రాంతంలో ఓ పాఠశాలపై ఇజ్రాయెల్ దాడి చేసింది. ఈదాడిలో దాదాపు వందమంది చనిపోయినట్లు స్థానిక మీడియా తెలిపింది. అయితే, ఇజ్రాయెల్ మిలిటరీ సెంటర్ మాత్రం హమాస్ కమాండ్ సెంటర్ పై దాడి చేసినట్లు వెల్లడించింది. గత వారంలో గాజాలోని 3 స్కూళ్లపై ఇజ్రాయెల్ దాడి చేసింది. ఇటీవల స్కూల్ పై జరిగిన దాడుల్లోనూ 30 మంది చనిపోయారు. ఆగస్టు 1న స్కూల్ పై జరిగిన దాడిలో 15 మంది చనిపోయారు. అక్టోబరు 7న హమాస్ మిలిటెంట్స్ జరిపిన దాడితో యుద్ధం ప్రారంభమైంది. అప్పుడు 1,198 మంది పౌరులు చనిపోయారు. అందుకు ప్రతీకారంగా గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. గాజాలో ఇప్పటివరకు 40,000 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారు. ఇటీవల జరిగిన హమాస్, హెజ్‌బొల్లాల కీలక నేతల హత్యలతో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు దాదాపు 40 వేల మంది పాలస్తీనీయులు మృతి చెందినట్లు స్థానిక ఆరోగ్య శాఖ వెల్లడించింది.

ఐక్యరాజ్యసమితి హ్యూమానిటేరియన్ ఆఫీస్ ప్రకారం గత 72 గంటల్లో కనీసం 60వేల మంది పాలస్తీనియన్లు వెస్ట్రన్ ఖాన్ యూనిస్ వైపు వలస వెళ్లి ఉండొచ్చని యూఎన్ ప్రతినిధి ఫ్లోరిన్సియె సోటోనినో తెలిపారు.

# దుస్తుల ఎంపికపై అమ్మాయిలకు స్వేచ్ఛ ఉండాలి

న్యూఢిల్లీ: కళాశాల క్యాంపస్‌లో హిజాబ్, బురఖా, క్యాప్, నఖాబ్‌లు ధరించడాన్ని నిషేధిస్తూ ముంబయిలోని ఒక కాలేజీ జారీ చేసిన సర్క్యులర్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం పాక్షికంగా స్టే విధించింది. తాము ధరించే దుస్తులను ఎంపిక చేసుకునే స్వేచ్ఛ విద్యార్థినులకు ఉండాలని మధ్యంతర ఉత్తర్వులిచ్చింది.

సంబంధిత కళాశాల యాజమాన్యానికి నోటీసు జారీచేసింది. దీనిపై నవంబరు 18లోగా స్పందన తెలియజేయాలని ఆదేశించింది. క్యాంపస్‌లో హిజాబ్, బురఖాలకు వ్యతిరేకంగా ముంబయిలోని ఎన్‌జీ ఆచార్య అండ్ డీకే మరాఠీ కాలేజీ ఇటీవల సర్క్యులర్‌ను జారీచేసిన సంగతి తెలిసిందే.దీనిపై కొందరు విద్యార్థులు బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. కళాశాల నిర్ణయాన్ని ఉన్నత న్యాయస్థానం సమర్థించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ వారు సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం తాజాగా విచారణ జరిపింది.‘



’అమ్మాయిలు ఏ దుస్తులు ధరించాలో చెప్పడం ద్వారా మీరు వారికి సాధికారత ఎలా కల్పించగలరు? దుస్తుల విషయంలో విద్యా సంస్థలు తమ నిర్ణయాలను విద్యార్థినులపై రుద్దకూడదు” అని జస్టిస్ సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కళాశాల యాజమాన్యం తరఫు న్యాయవాది మాధవి దివాన్ స్పందిస్తూ.. తమది కో ఎడ్యుకేషన్ సంస్థ అని చెప్పారు. విద్యార్థుల మతపరమైన గుర్తింపు బహిర్గతం కాకూడదన్నదే తమ సర్క్యులర్ ఉద్దేశమన్నారు. హిజాబ్, బురఖా, నఖాబ్‌లపైనే కాకుండా రిప్డ్ జీన్స్, ఇతర రకాల దుస్తులకూ నిషేధాన్ని వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. ఈ వివరణతో సంతృప్తి చెందని ధర్మాసనం.

. ‘‘విద్యార్థుల మతపరమైన గుర్తింపు బయటపడకూడదన్నదే కాలేజీ ఉద్దేశమైనప్పుడు బొట్టు పెట్టుకోవడాన్ని కూడా నిషేధిస్తారా? విద్యార్థుల పేర్లు వారి మతపరమైన గుర్తింపును బయటపెట్టడంలేదా? అలాగని ఇకనుంచి వారిని నంబర్లతో పిలుస్తారా? ఇలాంటి నిబంధనలను తీసుకురాకండి’’ అని స్పష్టంచేసింది.”స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్ల తర్వాత.. ఇప్పుడే మీరు దేశంలో ఇన్ని మతాలు ఉన్నాయని గుర్తించారు.

# రష్యాలోకి 30 కి.మీ చొచ్చుకెళ్లిన ఉక్రెయిన్ ఆర్మీ



రష్యా–ఉక్రెయిన్ యుద్ధం కొత్త మలుపు తిరిగింది. ఉక్రెయిన్ సైన్యం ఇప్పుడు రష్యా భూభాగంలోకి చొరబడింది. దాదాపు 1000 మందికిపైగా ప్రత్యేక బలగాలతో కూడిన ఉక్రెయిన్ సైనిక యూనిట్ రష్యా సరిహద్దులు దాటి 30 కిలోమీటర్ల మేర లోపలికి చొచ్చుకు వెళ్లింది. ఈశాన్య ఉక్రెయిన్‌లోని సుమీ ఒబ్లాస్ట్ ప్రాంతం నుంచి బయలుదేరిన ఈ సైనిక యూనిట్ రష్యాలోని కుర్స్క్ ఒబ్లాస్ట్ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుంది. ఈ ప్రాంతం పరిధిలోని స్వెర్ ద్లికోవో, సుద్జా, మలయా, ల్యూంబీ మోవ్కా నగరాలలో ఉక్రెయిన్ ఆర్మీ పాగా వేసింది. ఈ విషయాన్ని రష్యా ఆర్మీ కూడా ధ్రువీకరించింది. ఉక్రెయిన్ ఆర్మీ చర్యలపై స్వయంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా ఘాటుగా స్పందించారు. దీనికి తగిన సమాధానం ఇస్తామని ప్రకటించారు. ఈనేపథ్యంలో పెద్దఎత్తున యుద్ధ ట్యాంకులు, రాకెట్ లాంచర్లు, సైనిక ట్రక్కులతో ఆయా నగరాలను రష్యా ఆర్మీ చుట్టుముట్టింది. అక్కడి నుంచి ఉక్రెయిన్ సైన్యాన్ని వెనక్కి నెట్టే ప్రయత్నాల్లో నిమగ్నమైంది. ఉక్రెయిన్ నగరాలపై రష్యా యుద్ధ విమానాలు ఇటీవలే భీకర దాడులు చేశాయి. జనావాసాలపైనా బాంబులను జార విడిచారు. ఆ దాడుల్లో ఎంతోమంది సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈనేపథ్యంలో రష్యాపై ప్రతీకారం తీర్చుకుంటామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రతిజ్ఞ చేశారు. ఈక్రమంలోనే రష్యాలోకి ఉక్రెయిన్ ఆర్మీ ప్రవేశించిందని పరిశీలకులు అంటున్నారు. రష్యాను ఒత్తిడిలోకి నెట్టే వ్యూహంలో భాగంగానే ఇలా చేసి ఉంటారని భావిస్తున్నారు. ప్రస్తుతం ఉక్రెయిన్ ఆర్మీ వినియోగిస్తున్న ఆయుధాలన్నీ దాదాపుగా ఐరోపా, అమెరికా, నాటో దేశాల నుంచి వచ్చినవే కావడం గమనార్హం.

# చెన్నై విమానాశ్రయంలో ఏడంచెల భద్రత

చెన్నై: భారత 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చెన్నై విమానాశ్రయంలో శుక్రవారం నుంచి ఏడంచెల భద్రత ఏర్పాటు చేశారు. దీని కారణంగా స్వదేశీ ప్రయాణికులు గంటన్నర ముందు, అంతర్జాతీయ విమాన ప్రయాణికులు మూడున్నర గంటల ముందుగా విమానాశ్రయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. త్రిశూలం నుంచి మీనంబాక్కం వరకు ఉన్న స్వదేశీ, అంతర్జాతీయ విమానాశ్రయాలు, కార్గో, విమానాలకు ఇంధనం నింపే ప్రాంతాల్లో బాంబ్ స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్ బృందాలు విధుల్లో పాల్గొంటున్నారు. ఈ నెల 15న జరిగే దేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడులను భగ్నం చేసేలా ఉగ్రదాడి జరిగే అవకాశముందని కేంద్ర హోంశాఖకు రహస్య సమాచారం అందింది. దీంతో దేశవ్యాప్తంగా విమానాశ్రయాలు, రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, ప్రజలు అధికంగ తిరిగే ప్రాంతాలు, ఆలయాలు, చర్చిలు, మసీదుల వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు. ఈ నేపథ్యంలో, చెన్నై విమానాశ్రయంలో శుక్రవారం నుంచి ఏడంచెల భద్రత ఏర్పాటుచేశారు. గడిచిన రెండు నెలల కాలంలో చెన్నై విమానాశ్రయానికి పదిసార్లు బాంబు బెదిరింపు రావడంతో ఇప్పటికే ఈ ప్రాంతంలో ఐదంచెల భద్రత కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏడంచెల భద్రత ఏర్పాటుచేశారు. విమానాశ్రయం బయట స్థానిక పోలీసులు, లోపల కేంద్ర పారిశ్రామిక బలగాలు గస్తీ చేపట్టాయి. విమానాశ్రయానికి వచ్చే వాహనాలను ప్రవేశ ద్వారం వద్దే ఆపి భద్రతా దళాలు తనిఖీ చేసిన తరువాతే లోపలికి పంపిస్తున్నారు. ప్రయాణికుల లగేజీని మెటల్ డిటెక్టర్లతో పరిశీలిస్తున్నారు. విమానాశ్రయ భద్రత దృష్ట్యా సందర్శకుల ప్రవేశంపై ఇప్పటికే నిషేధం విధించారు. కానీ, ప్రముఖులు వచ్చిన సమయంలో వారికి ఆహ్వానం పలికేందుకు కార్యకర్తలు పెద్దసంఖ్యలో వస్తుంటారు. వారికి కూడా ప్రస్తుతం కొన్ని నిబంధనలు విధించారు. విమానాశ్రయ ప్రాంగణం, పరిసరాల్లో ఇప్పటికే సీసీ కెమెరాలుండగా, అదనపు కెమెరాలు ఏర్పాటుచేసి కంట్రోల్ రూమ్ నుంచి 24 గంటలు పర్యవేక్షిస్తున్నారు. ఈ తనిఖీలు ఈ నెల 20వ తేది వరకు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# ఒలంపిక్స్ ముగిసేలోపు తీర్పు చెబుతాం..



భారత రెజ్లర్ వినేశ్ ఫొగట్ అప్పీల్‌పై శుక్రవారం పారిస్ కోర్టు కీలక ప్రకటన చేసింది. అత్యవసరంగా తీర్పు వెల్లడించాలని వినేశ్ ఫొగట్ తమను కోరలేదని అన్నారు.కేవలం సిల్వర్ మెడల్ షేర్ చేయాలని రిక్వెస్ట్ చేసిందని గుర్తుచేశారు. ఈరోజు ఇరుపక్షాల వాదనలు వింటామని హామీ ఇచ్చారు. ఒలంపిక్ క్రీడలు ముగిసే లోపు తమ నిర్ణయం, తీర్పు వెల్లడిస్తామని ప్రకటించారు. కాగా, 50 కిలోల విభాగంలో పోటీ పడేందుకు కావాల్సిన బరువు కంటే ఆమె 100 గ్రాములు ఉండటంతో ఒలింపిక్ కమిటీ, రెజ్లింగ్ కమిటీ అనర్హత వేటు వేశాయి. వినేశ్‌కు దేశ వ్యాప్తంగా అనేకమంది ప్రముఖులు అండగా నిలిచారు. ప్రధాని మోడీ స్పందించి ‘చాంపియన్లకే చాంపియన్. మీ పోరాట పటిమ అందరికీ ఆదర్శం’ అని ఫొగట్‌కు భరోసా ఇచ్చారు. రాష్ట్రపతి ద్రౌపది స్పందించి అసాధారణ ప్రతిభ కనబరిచారు. తన ప్రతిభతో దేశం గర్వపడేలా చేశారు అని రాష్ట్రపతి సందేశం పంపించారు...

# పార్లమెంట్‌లో ఆసక్తికర సన్నివేశం..



న్యూఢిల్లీ:పార్లమెంట్ ఆవరణలో శుక్రవారం సాయంత్రం ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా పలువురు అధికార, విపక్ష నేతలు తేనీటి విందులో పాల్గొన్నారు.అనధికారికంగా జరిగిన భేటీలో మోదీ, రాహుల్ ఒకరినొకరు నవ్వుతూ పలకరించుకున్నారు. సభలో ఉప్పునిప్పుగా ఉండే ఈ అగ్రనేతలిద్దరూ ఇలా ఒకేచోట కూర్చున్న ఫొటో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఆగస్టు 12 వరకు జరగాల్సి ఉండగా.. ఉభయ సభలూ నేడు నిరవధికంగా వాయిదా పడ్డాయి. అనంతరం పార్లమెంట్ ఆవరణలో సాయంత్రం 4 గంటల సమయంలో ఈ భేటీ జరిగింది. మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సోఫాలో కూర్చోగా.. పక్కనే కుర్చీలో రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, రామ్మోహన్ నాయుడు, డీఎంకే ఎంపీ కనిమొళి తదితరులు వరుసగా కూర్చున్నారు. ఎదురుగా మరో సీట్లో రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా ఉన్నారు. ఈ భేటీకి సంబంధించి ఇతర వివరాలేవీ బయటకు రాలేదు. ఇటీవల బంగ్లాదేశ్‌లో అలకల్లోల పరిస్థితులపై అఖిలపక్ష భేటీలోనూ దాదాపు ఇటువంటి దృశ్యమే ఆవిష్కృతమైంది..

## జాతి వ్యతిరేక హింసను సహించం

జాతి వ్యతిరేక దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, హింసను ప్రోత్సహించే వారిని అంగీకరించబోమని, బంగ్లాదేశ్‌లో హిందువులతోపాటు మైనారిటీలపై దాడులు ఆందోళనకరమని ఐక్యరాజ్య సమితి స్పష్టం చేసింది. వాటిని వెంటనే నివారించాలని సూచించింది. మరోవైపు బంగ్లాలో మైనారిటీలపై దాడులకు అడ్డుకట్ట వేసేలా ఆ దేశంతో కలిసి పని చేసేందుకు భారత ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఇక బంగ్లాలో హిందువులపై దాడుల కట్టడికి చర్యలు తీసుకోవాలని ఆరెస్సెస్ డిమాండు చేసింది. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు వెంటనే అడ్డుకట్ట వేయాలని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ ఉప అధికార ప్రతినిధి ఫర్హాన్ హక్ స్పష్టం చేశారు. గత కొన్ని వారాలుగా సాగుతున్న ఈ హింస ఆందోళనకరమని అభిప్రాయపడ్డారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై గుటెరస్ అభిప్రాయాన్ని కోరగా.. ఆయన తరఫున హక్ స్పందించారు. రిజర్వేషన్ల సంస్కరణల కోసం బంగ్లాదేశ్‌లో మొదలైన ఆందోళనల్లో హింస చెలరేగి పలు హిందూ ఆలయాలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్‌కు మద్దతిచ్చిన ఇద్దరు హిందూ నాయకులనూ చంపేశారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో మైనారిటీలమీద హింసపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది.

# నెక్ట్స్ వారంలో ఇజ్రాయెల్-హమాస్ మధ్య సంధి చర్చలు

ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల నుంచి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నప్పటికి ఇజ్రాయెల్ మాత్రం హమాస్‌పై దాడులు ఆపడం లేదు. ఇప్పటికే ఈ యుద్ధంలో దాదాపు 40 వేల మందికి పైగా చనిపోయారు. అనధికారికంగా ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. ఈ క్రమంలో తాజాగా వచ్చిన సమాచారం ప్రకారం, యుద్ధాన్ని ముగించడానికి ఇజ్రాయెల్–హమాస్ మధ్య సంధి చర్చలు ఆగస్టు 15 న జరగబోతున్నాయి. అమెరికా, ఈజిప్ట్, ఖతార్ మధ్యవర్తిత్వం చేయడం ద్వారా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు దీనికి అంగీకరించారు. ఈ చర్చల్లో ప్రధానంగా గాజా కాల్పుల విరమణ, బందీల విడుదల ఒప్పందాన్ని ఖరారు చేసే అవకాశం ఉంది. ఈ చర్చలు దోహా లేదా కైరోలో జరగవచ్చని తెలుస్తుంది. ఇజ్రాయెల్ తమ దేశం నుంచి చర్చల కోసం ఒక ప్రతినిధి బృందాన్ని పంపుతుందని ఆ దేశ అధికారిక వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. అయితే ఈ చర్చలపై హమాస్ ఇంకా స్పందించలేదు. %ఖూ% పరిపాలన సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ, యుద్ధాన్ని ముగించడానికి రెండు వైపుల నుంచి సానుకూల అభిప్రాయం వ్యక్తం కావాలి. అయితే ఈ చర్చలు జరిగేలోపు ఎలాంటి తీవ్రమైన దాడులు చోటుచేసుకోకుండా ఉంటే ఇది సాఫీగా సాగుతుందని అన్నారు. ఇజ్రాయెల్‌పై ఇప్పటికే ఇరాన్, దాని మద్దతు గల హిజ్బుల్లా గ్రూపులు చాలా కోపంగా ఉన్నాయి. తమ నాయకుల హత్యకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ సరిహద్దు ప్రాంతాలపై రాకెట్లతో దాడులు చేస్తున్నాయి..

# వచ్చే నెలలో తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటన..

చెన్నై: ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చే నెలలో తమిళనాడులో పర్యటించనున్నారు. రాష్ట్రంలో తిరిగే రెండు వందే భారత్ రైళ్లతోపాటు రామేశ్వరం – పాంబన్ వంతెనను కూడా ఆయన ప్రారంభించనున్నారు. అయితే ప్రధాన పర్యటన అధికారికంగా ఖరారు కావాల్సి వుంది. చెన్నై – నాగర్‌కోయిల్, మదురై–బెంగళూరు మధ్య కొత్తగా వందేభారత్ రైళ్లను నడపాలని దక్షిణ రైల్వే నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన తుది విడత పనులు కూడా పూర్తయ్యాయి. నిజానికి జూన్‌లోనే ఈ రెండు రైళ్లను ప్రధాని ప్రారంభించాల్సివుంది. కానీ కోల్‌కతలో సంభవించిన ఘోర రైలు ప్రమా దం, చెన్నై – తాంబరం – మదురై మార్గంలో రైల్వే పనుల్లో జాప్యం కారణంగా ఆ రెండు సర్వీసులు ప్రారంభం కాలేకపోయాయి. అయితే ఇప్పుడు అన్నీ సద్దుమణగడంతో ఈ రెండు రైళ్లను నడపాలని దక్షిణరైల్వే నిర్ణయించింది. దీంతో పాటు మరో 8 మార్గాల్లోనూ వందేభారత్ సేవలు అందనున్నాయి. ఐసీఎఫ్?లో ఇప్పటికే 70 వందేభారత్ రైళ్లు సిద్ధమవ్వగా, ఇందులో 51 రైళ్లు పరుగులు పెడుతున్నాయి. 9 రైళ్లను అత్యవసర సేవలకు వుంచగా, మరో 10 వందే భారత్ రైళ్లు పట్టాలెక్కేందుకు ఎదురు చూస్తున్నాయి. అందులో రెండు రైళ్లు వచ్చే నెల చెన్నై – నాగర్‌కోయిల్, మదురై – బెంగళూరు మధ్య పరుగులు పెట్టనున్నాయి. వాటిని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చే నెలలో ప్రారంభించనున్నట్లు రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు. పాంబన్–రామేశ్వరం మార్గంలో వంతెన పనులు పూర్తి కావచ్చాయి. దానిని కూడా సెప్టెంబరులో ప్రారంభించేందుకు దక్షిణరైల్వే సన్నాహాలు చేస్తోంది.

# భారత్ మార్కెట్లోకి ఐటెల్ ఏ50..!

న్యూఢిల్లీ : ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఐటెల్ తన ఐటెల్ ఏ50 ఫోన్ ను త్వరలో భారత్ మార్కెట్లో లాంచ్ చేయనున్నది. అధికారికంగా లాంచింగ్ తేదీ ప్రకటించకున్నా, ఫోన్ ధర, స్పెషిఫికేషన్స్ మీడియాలో లీక్ అయ్యాయి.బడ్జెట్ ధరలోనే ఐటెల్ ఏ50 ఫోన్ అందుబాటులో ఉంటుందని తెలుస్తోంది. గ్లోబల్ మార్కెట్లలో యూనిసోక్ టీ603 ఎస్వోసీ ప్రాసెసర్ తో విడుదల చేశారు. 8-మెగా పిక్సెల్ రేర్ కెమెరా, 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది. వచ్చే వారం భారత్ మార్కెట్లోకి రానున్న ఐటెల్ ఏ50 ఫోన్ ధర రూ.7,000 లోపు ఉంటుందని భావిస్తున్నారు. గత జనవరిలో భారత్ మార్కెట్లో ఆవిష్కరించిన ఐటెల్ ఏ70 ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.6,299, 4 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.6,799, 4జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.7,299 పలుకుతుంది.




ఐటెల్ ఏ50 ఫోన్ పలు కలర్ ఆప్షన్లు, మెమోరీ ఆప్షన్లలో లభిస్తుందని భావిస్తున్నారు. 6.56 అంగుళాల హెచ్‌డీం డిస్ ప్లే కలిగి ఉంటుంది. అంతే కాదు కొనుగోలు చేసిన 100 రోజుల్లో వన్ టైం ఫ్రీ స్క్రీన్ రీప్లేస్ మెంట్ ఆఫర్ కూడా అందిస్తుంది. సియాన్ బ్లూ, లైం గ్రీన్, మిస్టీ బ్లాక్, షిమ్మర్ గోల్డ్ కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటుంది. ఐటెల్ ఏ50 ఫోన్ 720ఐ1612 పిక్సెల్స్ రిజొల్యూషన్ తోపాటు 6.6 అంగుళాల డిస్ ప్లే కలిగి ఉంటుంది. ఒక్టాకోర్ యూనిసోక్ టీ603 ప్రాసెసర్ తో పని చేస్తుంది. 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ ర్యామ్ వేరియంట్ గా వస్తుందని భావిస్తున్నారు. 8-మెగా పిక్సెల్ రేర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 5-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. ఆండ్రాయిడ్ 14 ఓఎస్ సిస్టమ్ తో పని చేస్తుందీ ఫోన్. 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్న ఫోన్.. సెక్యూరిటీ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ కలిగి ఉంటుంది.

# సమాచార నాణ్యతా ముఖ్యమే




న్యూఢిల్లీ: క్యాపిటల్ మార్కెట్‌ను మరింత సంస్కరించేందుకు మార్కెట్ నియంత్రణ మండలి సెబీ సిద్ధమైంది. ఇందులో భాగంగా పెర్‌ఫార్మెన్స్ వ్యాలిడేషన్ ఏజెన్సీ, డేటా బెంచ్‌మార్కింగ్ ఇనిస్టిట్యూషన్ పేరుతో రెండు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సెక్యూరిటీస్ మార్కెట్లో మదుపరులకు అందే సమాచార నాణ్యత పెంచేందుకు సెబీ ఈ చర్యలు ప్రతిపాదించింది. ఇన్వెస్టమెంట్ అడ్వైజర్స్ (ఐఏ), రీసెర్చి అనలిస్టులు (ఆర్ఏ), ఆల్గో ప్రొవైడర్ల సేవల నాణ్యతను పెర్‌ఫార్మెన్స్ వ్యాలిడేషన్ ఏజెన్సీ మదింపు చేస్తుంది. ఇక వివిధ ఆస్తులకు సంబంధించిన ప్రామాణిక డేటా వివరాలను డేటా బెంచ్‌మార్కింగ్ ఇనిస్టిట్యూషన్ పర్యవేక్షిస్తుంది. గత ఆర్థిక సంవత్సరం వార్షిక నివేదికలో సెబీ ఈ వివరాలు వెల్లడించింది. బీమా కంపెనీలు, పెన్షన్ ఫండ్ సంస్థలు మున్సిపల్ బాండ్స్‌లోనూ మదుపు చేయాలని సెబీ ఈడీ ప్రమోద్ రావు కోరారు. మన దేశ ఆర్థిక వ్యవస్థతో పోలిస్తే ప్రస్తుతం ఈ బాండ్స్ మార్కెట్ 30,000 కోట్ల అమెరికా డాలర్లు మాత్రమేనన్నారు. అమెరికాలో మున్సిపల్ బాండ్స మార్కెట్ 4లక్షల కోట్ల డాలర్లు ఉంటుందన్నారు.

# క్రమానుగత పెట్టుబడులు పెరుగుతున్నాయ్



హైదరాబాద్: ఆర్థిక పెట్టుబడులపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. అంతర్జాతీయంగా పలు అంశాలు దేశీయ స్టాక్ మార్కెట్‌పై ప్రభావం చూపిస్తున్నా, మదుపరులు క్రమానుగత పెట్టుబడులు (సిప్) కొనసాగిస్తున్నారు. గత ఎనిమిదేళ్లుగా సిప్‌ల ద్వారా మ్యూచువల్ ఫండ్లలోకి వస్తున్న మొత్తం 7.5 రెట్ల వరకు పెరిగింది. జులైలో జీవన కాల గరిష్ఠమైన రూ.23,331.75 కోట్ల మేరకు సిప్ రూపంలో స్టాక్ మార్కెట్లోకి వచ్చినట్లు భారతీయ మ్యూచువల్ ఫండ్ల సంఘం (యాంఫీ) శుక్రవారం వెల్లడించింది. జూన్‌లో ఈ మొత్తం రూ.21,262.22 కోట్లుగా ఉంది. గత 4 నెలలుగా చూస్తే, ఈ రూపేణ ఫండ్లలోకి వస్తున్న మొత్తం రూ.20వేల కోట్లకు పైగానే ఉంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో వచ్చిన పెట్టుబడులతో పోలిస్తే ఈ మొత్తం 44% అధికమని యాంఫీ తెలిపింది. జులైలో కొత్తగా 72,61,928 సిప్ ఖాతాలు ప్రారంభమయ్యాయి. దీంతో ఈ ఖాతాల మొత్తం సంఖ్య 9,33,96,174కు చేరింది. ఏయూఎం రూ.65 లక్షల కోట్లకు చేరువగా: మ్యూచువల్ ఫండ్ల నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువ (ఏయూఎం) జులై చివరకు రూ.64.96 లక్షల కోట్లకు చేరింది. జూన్ ఆఖరుకు ఈ మొత్తం రూ.61.15 లక్షల కోట్లుగా ఉంది. నికర పెట్టుబడులు జులైలో రూ.37,113 కోట్లుగా ఉన్నాయి. జూన్‌లో వచ్చిన రూ.40,608 కోట్లతో పోలిస్తే ఇది 9% తక్కువ. అయినా 2021 మార్చి నుంచి వరుసగా 41 నెలల పాటు నికర పెట్టుబడులు సానుకూలంగానే ఉన్నాయి. రిటైల్ మ్యూచువల్ ఫండ్ల ఫోలియోల సంఖ్య 15.89 కోట్లకు పైగా ఉంది. దీర్ఘకాలిక, క్రమానుగత పెట్టుబడుల గురించి మదుపరులలో అవగాహన పెరిగిందని యాంఫీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని వెల్లడించారు. ఆదాయపు పన్ను ఆదా కోసం ఉపయోగపడే ఈక్విటీ ఆధారిత పొదుపు పథకాలు (ఈఎల్ఎస్ఎస్) మినహా అన్ని విభాగాల్లోని ఫండ్లలోకి పెట్టుబడులు అధికంగానే వచ్చాయి.

# ఇంధన విప్లవానికి భారత్ కేంద్రం కావాలి



హైదరాబాద్: తక్కువ కర్బన వ్యర్థాలను విడుదల చేసే టెక్నాలజీలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచస్థాయిలో ఇంధన విప్లవానికి భారత్ కేంద్రంగా మారాలని జీ-20 షెర్పా, నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ పిలుపు ఇచ్చారు. ఆధునిక బ్యాటరీ టెక్నాలజీలపై చర్చించేందుకు అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ (ఏఆర్ఈఎం) పూర్తి యాజమాన్య సంస్థ అమరరాజా అడ్వాన్స్‌డ్ సెల్ టెక్నాలజీస్ (అరాక్ట్) నిర్వహించిన "ఎవాల్వ్ 2024" సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్య చేశారు. ఎవాల్వ్ సదస్సు వంటివి పరిశ్రమకు చెందిన నాయకులు, విద్యావేత్తలు, విధాన నిర్ణేతలను ఒకే వేదిక పైకి తెస్తాయని ఆయన అన్నారు. "ఇంధన పరివర్తన: భవిష్యత్ సంసిద్ధత, భారత ప్రాధాన్య వైఖరి" పేరిట అరాక్ట్ ఈ కార్యక్రమం నిర్వహించింది. తక్కువ కర్బన టెక్నాలజీలతో పారిశ్రామికీకరణ, పట్టణీకరణ ద్వారా ప్రపంచానికే నాయకత్వం వహించగల స్థాయిలో భారత్ ఉన్నదని కాంత్ అన్నారు. కీలకమైన టెక్నాలజీ, సరఫరా వ్యవస్థలకు సంబంధించిన సవాళ్లకు దీటైన పరిష్కారాలు కనుగొనేందుకు భాగస్వామ్య వర్గాలన్నింటినీ ఒకే వేదిక పైకి తీసుకురావడం ఎవాల్వ్ 2024 లక్ష్యమని ఏఆర్ఈఎం చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జయదేవ్ గల్లా అన్నారు.

# ఒక బ్యాంక్ అకౌంట్‌కు నలుగురు నామినీలు

న్యూఢిల్లీ: ఒక బ్యాంక్ అకౌంట్‌కు ఒకేసారి నలుగురి వరకు నామినీలను పెట్టుకోవడానికి వీలుకల్పించే బ్యాంకింగ్ చట్టం ( సవరణ), 2024 బిల్లును ఫైనాన్స్ మినిస్టర్ నిర్మలా సీతారామన్ శుక్రవారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టారు. ప్రస్తుతం ఒక నామినీనే పెట్టుకోవచ్చు. డిపాజిట్లు, సేఫ్ కస్టడీలోని ఆర్టికల్స్, సేఫ్టీ లాకర్స్ డిపాజిటర్లు చనిపోయాక వీరి లీగల్ వారసులకు ఈజీగా చేరేందుకు తాజా ప్రపోజల్ సాయపడుతుందని అంచనా. నామినీలను ఒక ఆర్డర్‌లో పెడతారు. మొదటి నామినీ సంబంధిత ఫండ్స్?ను అందుకోలేకపోతే ఆర్డర్‌లోని రెండో నామినీని సంప్రదిస్తారు. అలా లిస్టులోని నామినీలకు ఆర్డర్ బట్టి ప్రయారిటీ ఇస్తారు. క్లెయిమ్ చేసుకోని డివిడెండ్లు, షేర్లు, వడ్డీ లేదా బాండ్లను ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్‌కు కేటాయించాలని ఈ బిల్లులో ఉంది. ఇన్వెస్టర్లు ట్రాన్స్‌ఫర్ లేదా రిఫండ్‌ను ఈ ఫండ్ నుంచి కోరొచ్చు. షేర్‌హోల్డింగ్‌లో 'సబ్‌స్టాన్షియల్ (కీలకమైన) ఇంట్రెస్ట్' నిర్ణయించే లిమిట్‌ను ప్రస్తుతం ఉన్న రూ.5 లక్షల నుంచి రూ.2 కోట్లకు పెంచాలని ప్రపోజల్ ఉంది.



# రుణ గ్రహీతలకు షాక్.. కెనరా బ్యాంక్ వడ్డీరేట్ల పెంపు




న్యూఢిల్లీ : ప్రభుత్వరంగ సంస్థ కెనరా బ్యాంక్ రుణ గ్రహీతలకు షాకిచ్చింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బెస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని 5 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు ప్రకటించింది. దీంతో అన్ని రకాల రుణాలపై వడ్డీ రేట్లు అధికంకానున్నాయి. అత్యధిక మంది తీసుకునే ఏడాది కాలపరిమితితో వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీరేటు 8.95 శాతం నుంచి 9 శాతానికి సవరించింది. అలాగే మూడేండ్ల రుణాలపై రేటును 9.40 శాతానికి పెంచిన బ్యాంక్.. రెండేండ్ల రుణాలపై వడ్డీరేటును 9.30 శాతానికి పెంచింది. వీటితోపాటు నెల, మూడు, ఆరు నెలల రుణాలపై వడ్డీరేటు 8.35 శాతం నుంచి 8.80 శాతం మధ్యలో ఉంచింది. పెంచిన వడ్డీరేట్లు ఈ నెల 12 నుంచి అమలులోకి రానున్నట్లు పేర్కొంది. బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) కూడా తన ఎంసీఎల్ఆర్ రేటును ఐదు బేసిస్ పాయింట్లు సవరించింది. ఈ నెల 12 నుంచి అమలులోకి వచ్చేలా ఎంపిక చేసిన కాలపరిమితులపై ఎంసీఎల్ఆర్‌ని పెంచింది. ఒక్కరోజు, నెల రుణాలపై వడ్డీరేట్లను యథాతథంగా ఉంచిన బ్యాంక్..మూడు, ఆరు నెలల, ఏడాది కాలపరిమితి రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని పెంచింది. దీంతో ఏడాది రుణాలపై ఎంసీఎల్ఆర్ రేటు 8.90 శాతం నుంచి 8.95 శాతానికి చేరుకున్నది. అలాగే యూకో బ్యాంక్ కూడా ఈ నెల నుంచి అమలులోకి వచ్చేలా ఎంసీఎల్ఆర్‌ని పెంచింది. దీంతో రోజు, నెల, మూడు, ఆరు నెలలు, ఏడాది రుణాలపై వడ్డీరేటు 8.20 శాతం నుంచి 8.95 శాతం మధ్యలో వసూలు చేస్తున్నది.



# లంబోర్ఘిని నయా ఎస్‌యూవీ..

న్యూఢిల్లీ : ఇటలీకి చెందిన సూపర్ లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆటోమోబిలి లంబోర్ఘిని.. దేశీయ మార్కెట్లోకి మరో ప్లగ్-ఇన్ హైబ్రిడ్ వెర్షన్ ఫ్లాగ్‌షిప్ ఎస్‌యూవీ ఊరస్ ఎస్ఈ మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ కారు ధర రూ.4.57 కోట్లు(న్యూఢిల్లీ షోరూంలో). ఈ ఏడాది తొలినాళ్లలో అంతర్జాతీయ మార్కెట్లోకి అడుగుపెట్టిన రెండో హైబ్రిడ్ కారును ప్రస్తుతం దేశీయంగా విడుదలచేసింది సంస్థ. ట్విన్ టర్బో 4.0 లీటర్ వీ8 ఇంజిన్‌తో తయారైన ఈ కారులో 25.9 కిలోవాట్ల లిథియం అయాన్ బ్యాటరీతో తయారు చేసింది. సింగిల్ చార్జింగ్‌తో కేవలం 60 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. కేవలం 3.4 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు గంటకు 312 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. దేశవ్యాప్తంగా హైబ్రిడ్ వాహనాలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ నయా మాడల్‌ను విడుదల చేసినట్లు ఆటోమోబిలి లంబోర్ఘిని ఆసియా పసిఫిక్ రీజియన్ డైరెక్టర్ ఫ్రాన్సిస్కో స్కార్డోని తెలిపారు. 2023లో సంస్థ 103 యూనిట్లను విక్రయించింది.

# హైదరాబాద్ లో జొయిటిస్ విస్తరణ



మొదటి పేజీ తరువాయి భాగం

ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ అన్నారు. తమ కంపెనీ విస్తరణ జంతు ఆరోగ్యానికి సంబంధించి నరి కొత్త సాంకేతిక ఆవిష్కరణలకు ఉపయోగపడుతుందన్నారు.

తెలంగాణలో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుంటామని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. ప్రపంచంతో పోటీ పడే సేవలందించటంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటామన్నారు.

జొయిటిస్ కంపెనీ విస్తరణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులు, తమ ప్రభుత్వ విధానాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్?బాబు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఉద్యోగాలతో పాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. జొయిటిస్ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నిరోధించే మార్గాలు, చికిత్స సంబంధిత అంశాలపై పని చేస్తోంది. జంతు సంరక్షణలో భాగంగా పశు వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, రైతులకు అండగా నిలుస్తోంది. ఔషధాలతో పాటు వ్యాక్సిన్‌లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోంది.

# జల విద్యుత్. ప్రాజెక్టుల్లో గరిష్ట ఉత్పత్తికి సకల చర్యలు చేపట్టండి

మొదటి పేజీ తరువాయి భాగం

సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శనివారం ఆయన మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ లో థర్మల్, హైడల్ విద్యుత్తు ఉత్పాదనకు సంబంధించిన ఆ శాఖల %ఎవ% లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి ప్రతి ప్లాంట్ లో కనీసం 17 రోజుల విద్యుత్ ఉత్పాదనకు సరిపడా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మనమంతా నిబద్ధతతో, మనసుపెట్టి పనిచేయాలి నిర్లక్ష్యానికి, అలసత్వానికి, ఆలస్యానికి తావు లేదని తెలిపారు. విద్యుత్ శాఖలో పని చేయడం అంటే ప్రజల కోసం నిరంతరం పనిచేయడం. విద్యుత్ శాఖ అంటేనే 24/7 పనిచేసే అత్యవసర శాఖ అని అని స్థాయిలోని అధికారులు, సిబ్బంది గుర్తుపెట్టుకోవాలన్నారు. సమాజానికి వెలుగులు ఇచ్చే శాఖలో పనిచేస్తున్నామని పూర్తిగా సేవా దృక్పథంతో కూడిన బాధ్యతల్లో ఉన్నామని సిబ్బంది గుర్తించాలని తెలిపారు. ఎవరికైనా సమస్యలు ఉంటే వినేందుకు, వాటిని పరిష్కరించేందుకు 24 గంటల పాటు తాను అందుబాటులో ఉంటానని డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి అధికారులు, సిబ్బందికి భరోసా ఇచ్చారు. విద్యుత్ ఉత్పాదనలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి అన్నారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. సకాలంలో తీసుకోవాల్సిన నిర్ణయాలు తీసుకోకపోవడం వల్ల గతంలో శ్రీశైలం, జూరాల వంటి హైడల్ విద్యుత్ ప్రాజెక్టుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తిడం తద్వారా ఏర్పడిన నష్టాన్ని గుర్తు చేశారు. ఇక ఇప్పుడు నిర్ణయాలు తీసుకోవడంలో అలాంటి పరిస్థితి పునరావృతం కాకూడదన్నారు. ఇందుకుగాను వారానికి ఒకసారి విద్యుత్ కేంద్రాల పరిస్థితి, ఉత్పాదనకు సంబంధించిన నివేదికలు తనకు పంపాలని ఆదేశించారు. అధికారులకు ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రాజెక్టులకు సంబంధించి సీఈలు నిర్లక్ష్యం వహించినట్లుగా ఉ ఒటే రాతపూర్వకంగా వారి నుంచి వివరణ తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఉన్నదా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# బిసి గురుకుల వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లు

**-ఈనెల 31వ తేదీ లోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి**

**- రేపటి నుంచి అందుబాటులో ఆన్ లైన్ అప్లికేషన్స్**

**- ఇఏపిసెట్-2024లో అర్హత సాధించిన వారికి అవకాశం**

**- గురుకుల విధానం వనపర్తి, కరీంనగర్ లో కాలేజీ లు**

**- సంస్థ కార్యదర్శి బడుగు సైదులు, ఐఎఫ్ఎస్**

హైదరాబాద్ :మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల ( Affiliated to PJTSAU )లలో B.Sc. (Hons .) మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం దరఖాస్తులు ఈనెల 12వ తేదీ నుంచి అందుబాటులో ఉంటాయని సంస్థ కార్యదర్శి బడుగు సైదులు, ఐఎఫ్ఎస్ గారు తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వ ఇఎపిసెట్-2024ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థినీలు ఆన్లైన్ https://mjptbcwreis.telangana.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన తెలిపారు. వనపర్తి మరియు కరీంనగర్ లో ఉన్న మహిళా వ్యవసాయ డిగ్రీ కళాశాలల్లో చేరేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థినీలుఈనెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇఏపిసెట్-2024 ప్రవేశ పరీక్షలో సాధించిన ర్యాంకు, రిజర్వేషన్ ప్రాతిపదికన విద్యార్థినీలనుఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. సీటు సాధించిన విద్యార్థినీలు కాలేజి హాస్టల్ లోనే ఉండాలని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న విద్యార్థినీ తల్లిదండ్రుల వార్షికాదాయం రూ. 1,50,000/, పట్టణ ప్రాంతాల్లో నివసించే వారి వార్షిక ఆదాయం రూ. 2,00,000/- మించని విద్యార్థినీలు మాత్రమే అర్హులని తెలిపారు . దరఖాస్తు చేయడంలో ఏమైనా సందేహాలు ఉంటే కార్యాలయ పనివేళల్లో 040-23328266 ఫోన్ నెంబర్లో సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

# ఇల్లు పీకి పందిరి వేసిన చందంగా ఉంది కేసీఆర్ నిర్వాకం

**మొదటి పేజీ తరువాయి భాగం**

హైదరాబాద్ : ఎనకట ఒకడు ఉన్న ఇల్లు పీకి పందిరి వేసినట్టుగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పనితనం కూడా ఆలాగే ఉందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. తన పుట్టినిల్లు అయిన చింత మడక గ్రామంలో సిఎం హోదాలో ఐదేళ్ల క్రితం డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తానని పేదోళ్ల ఇండ్లన్నీ కూల్చి వేసి ఇప్పటివరకు వారికి నిలువ నీడ లేకుండా చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి దశ దిశ చూపిస్తా అని ప్రగల్బాలు పలికిన ఆయన ఉన్న ఉరోళ్లకే పంగ నామాలు పెట్టారని విమర్శించారు. "చింతమడకలో ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మించి ఇస్తానని 22 జులై 2019 లో ఆర్భాటంగా ప్రకటించారు. పెద్ద సారు చేసిన ప్రకటనను నమ్మి తమ ఇళ్లను, గుడిసెలను అక్కడి నిరుపేదలు సర్కారుకు అప్పగించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం వాటిని కూల్చి వేశారు. ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటన మేరకు లబ్ధిదారులను గుర్తించి 1909 ఇళ్లను అధికారులు మంజూరు చేశారు. కానీ 1215 ఇళ్ల ను నిర్మించడానికి మాత్రమే కాంట్రాక్టర్లు ఒప్పందం చేసుకున్నారు. 694 ఇళ్లకు అగ్రిమెంట్ జరగలేదు, నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు, గత ఏడాది డిసెంబర్ నాటికి నాలుగు సంవత్సరాల లో 1103 ఇళ్ల ను మాత్రమే పూర్తి చేశారు. ఇంకా 148 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. ఇళ్ల నిర్మాణం పూర్తి కాకపోవడంతో దాదాపు 60 నుంచి 70 కుటుంబాలు ఉన్న ఇంటిని, గుడిసెలను కోల్పోయి రోడ్డున పడ్డాయి. పలువురు పేదలు పొలంగట్ల దగ్గర గుడిసెలు వేసుకున్నారు. మరి కొంతమంది ఇతర ప్రాంతాలకు వలస పోయారు. ఇళ్ల కోసం ఐదేళ్లుగా కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు, కానీ...ఇల్లు రాలేదు ఉన్న ఇల్లు పోయింది, గుడిసె పోయింది. లబ్ధిదారులకు కేటాయించినా కొన్ని ఇళ్లకు తాళం చెవులు ఇచ్చి హ్యాండ్ ఓవర్ చేయలేదు. చేసిన ఇండ్లకు కనీస సౌకర్యాలు కల్పించలేదు" అని తెలిపారు. నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమని, కానీ తొమ్మిదిన్నర సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని ఏలిన గత పాలకులు ఈ కర్తవ్యాన్ని విస్మరించారని, ప్రజల అవసరాలను ఆశలను గత ప్రభుత్వం వారి రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుందని విమర్శించారు. ఇందుకు నిలువెత్తు నిదర్శనం కేసీఆర్ సొంత గ్రామం చింతమడికే అని అన్నారు, "హామీలు ఇవ్వడమే కాదు ఇచ్చిన ప్రతి హామీని ఆచరణలో అమలు చేయడమే ఇందిరమ్మ రాజ్యమని, ముఖ్యంగా పేదవాడికి సొంత ఇల్లు ఒక కల... అది నెరవేరితే పేదవాడి ఇంట పండుగే అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదోళ్ళకు పూర్తి న్యాయం జరుగుతుంది. రాష్ట్రంలో ప్రతి వ్యక్తికి మేలు చేయాలని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం...లక్ష్యం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కానీ, కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు మాత్రమే రాష్ట్ర చరిత్రలో శిలాశాసనాలు అయ్యాయి.గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ నేతలంతా ఫామ్ హౌజ్‌లు కట్టుకుని పేదలకు మాత్రం ఇంటి సౌకర్యాన్ని విస్మరిస్తే ఇప్పుడు మేం వారికి కూడా నివాస వసతిని కల్పిస్తున్నాం. ఇది ప్రజా ప్రభుత్వం.. పేదల మేలు కోరే ప్రభుత్వం.. అందుకే ఇందిరమ్మ రాజ్యం అని గర్వంగా చెప్పుకుంటున్నాం" అన్నారు. తక్షణమే చింతమడకలో పర్యటించి ఇండ్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఏ పేదవాడు కూడా ఇబ్బంది పడకూడదని ఎలాంటి భేషజాలకు పోకుండా వీలైనంత త్వరగా అక్కడి ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు.

# కొత్త అంగన్ వాడీ సెంటర్లను మంజూరు చేయండి



మొదటి పేజీ తరువాయి భాగం

సహకారాన్ని పెంచాలని కోరారు. దేశంలోని అన్ని రాష్ట్రాల మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రులతో కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్న పూర్ణాదేవి శనివారం నాడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా రాష్ట్రాల్లోని మహిళా శిశు సంక్షేమ శాఖలో అమలవుతున్న పథకాలు, ఎదురవుతున్న సవాల్ల ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సచివాలయం నుంచి వీడి కాన్ఫరెన్స్ లో పాల్గోన్న సీతక్క, తెలంగాణలో అమలవుతన్న ప్రత్యేక సంక్షేమ పథకాలను మంత్రి సీతక్క వివరించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అవసరాలను కేంద్రం ముందుంచారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కొత్త అంగన్ వాడి సెంటర్లను మంజూరు చేయాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేసారు. అంగన్ వాడీ కేంద్రాల్లో టీచర్లు వినియోగిస్తున్న మొబైల్ ఫోన్ల స్థానంలో ట్యాబ్ లు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 35,700 అంగన్ వాడీ కేంద్రాల్లో ఏడు నెలల నుంచి 6 సంవత్సరాల మధ్య వయసు గల 14, 83, 940 చిన్నారులకు, 3,45,458 మంది గర్భిణీ , బాలింతలకు సేవలందిస్తున్నట్లు తెలిపారు. 3989 మిని అంగన్ వాడీలను మెయిన్ అంగన్ వాడీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసినట్లు చెప్పారు. అంగన్ వాడీ కేంద్రాల్లో నర్సీరీ క్లాస్ లను త్వరలో ప్రారంభిస్తున్నట్టు, టీచర్లకు అవసరమైన ట్రేనింగ్ ను పూర్తి చేసినట్లు మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా అంగన్ వాడీ చిన్నారులకు రంగు రంగుల యూనిఫాంలు ఇవ్వబోతున్నట్లు తెలిపారు. అంగన్ వాడి కేంద్రాల్లో బుక్ ర్యాక్స్, చౌకీలు, ప్లేయిన్ మాట్స్, థీమ్ బేస్డ్ పేయింటిగ్స్ తదితర మౌళిక సదుపాయలను అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్ వాడీ టీచర్లకు నెలకు రూ. 13, 650, ఆయాలకు రూ. 7800 చొప్పున గౌరవ వేతనం అందచేస్తున్నట్లు చెప్పారు. వారి వేతనాల్లో 67 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని..కేంద్రం తన వాటాను పెంచాలని కోరారు. అంగన్ వాడీ సెంటర్లల ద్వారా కిషోర బాలికల్లో రక్త హీనత తగ్గించడానికి రాగి లడ్డలను ప్రయోగాత్మంగా మూడు జిల్లాలో ప్రారంభించినట్లు చెప్పుకొచ్చారు. ఆపరేషన్ ముస్కాన్ ద్వారా జూలై మాసంలో 2755 పిల్లలను రెస్క్యూ చేసినట్లు చెప్పారు. దురదృష్టవశాత్తు మరణించిన అంగన్ వాడి టీచర్ల అంత్యక్రియల కోసం రూ. 20 వేలు, ఆయాలకు రూ. 10 వేలు అందచేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి సీతక్కతో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కమీషనర్ కాంతి వెస్లి తదితర ఉన్నతాధికారులు పాల్గోన్నారు.

**సీతక్క ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి**

సీతక్క ప్రతిపాదనలకు కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవి సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోరిన విధంగా కొత్త అంగన్ వాడి సెంటర్ల మంజూరుపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. మిని అంగన్ వాడీ సెంటర్లను మెయిన్ అంగన్ వాడి సెంటర్లుగా తెలంగాణ లో అప్ గ్రేడ్ చేయడాన్ని కేంద్ర మంత్రి అబినందించారు. మరిన్ని మిని సెంటర్లను అప్ గ్రేడ్ చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. తమ ప్రతిపాదలకు సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క కృతజ్నతలు తెలిపారు.


# తెలంగాణకు స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ సహకారం

**మొదటి పేజీ తరువాయి భాగం**

స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీని సందర్శించింది. స్టాన్ ఫోర్డ్ బైర్స్ సెంటర్ ఫర్ బయోడిజైన్ విభాగంలోని సీనియర్ ప్రతినిధులతో సమావేశమైంది. ఈ సందర్భంగా హెల్త్ కేర్లో కొత్త ఆవిష్కరణలు, విద్య, నైపుణ్య అభివృద్ధి అంశాలపైనే ప్రధానంగా చర్చలు జరిగాయి. తెలంగాణలో ఏర్పాటు చేసే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, న్యూ లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రభుత్వం వారిని ఆహ్వానించింది. పరస్పరం అధునాతన పరిజ్ఞానాన్ని పంచుకునే కార్యక్రమాలతో పాటు ఉమ్మడిగా పరిశోధనలు నిర్వహించాలనే అభిప్రాయాలు ఈ సమావేశంలో వ్యక్తమయ్యాయి. తెలంగాణలో స్టాన్ ఫోర్డ్ బయోడిజైన్ శాటి లైట్ సెంటర్‌ను ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలపై చర్చలు జరిగాయి. స్టాన్‌ఫోర్డ్ అధ్వర్యంలో జరిగే బయోడిజైన్ ఆవిష్కరణలను రాష్ట్రంలో అకడమిక్, హెల్త్ కేర్ విభాగాలకు అనుసంధానం చేయాలని తన ఆలోచనలను ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా వారితో పంచుకున్నారు. ఈ సమావేశం అనంతరం తెలంగాణ ప్రభుత్వానికి తగిన సహకారం అందిస్తామని యూనివర్సిటీలోని బయోడిజైన్ విభాగం అధిపతులు డాక్టర్ అనురాగ్ మైరాల్, డాక్టర్ జోష్ మాకోవర్ ప్రకటించారు. తమ ఆసక్తిని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖను అందించారు. భారీ వైద్య పరికరాల పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించిందని, దీంతో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రస్తావించారు. వైద్య పరికరాల విద్య, కొత్త ఆవిష్కరణలకు తమ మద్దతు ఉంటుందని ఆ లేఖలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... స్టాన్ ఫోర్డ్ లాంటి ప్రఖ్యాత యూనివర్సిటీతో భాగస్వామ్యం పంచుకోవటం తెలంగాణ యువత భవితకు కొత్త బాటలు వేస్తుందన్నారు. హెల్త్ కేర్ రంగంలో యువతకు నైపుణ్యాల అభివృద్ధిని అందించేందుకు స్టాన్ఫోర్డ్ భాగస్వామ్యం కోరినట్లు తెలిపారు. ఇప్పటికే దేశంలో పరిశ్రమలు, కొత్త ఆవిష్కరణల్లో తెలంగాణ ముందంజలో ఉందని చెప్పారు. స్టాన్‌ఫోర్డ్ బయోడిజైన్ లాంటి ప్రపంచ స్థాయి విభాగాలు కలిసి వస్తే స్కిల్స్ డెవలప్మెంట్ లో ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరుతుందని అభిప్రాయపడ్డారు. ఈ భాగస్వామ్యం ఒక్క తెలంగాణ వృద్ధికే కాకుండా.. యావత్ ప్రపంచానికి హెల్త్ కేర్ రంగంలో కీలకంగా నిలుస్తుందని అన్నారు. స్టాన్ ఫోర్డ్ భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏర్పాటయ్యే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీల లక్ష్యం నెరవేరుతుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణలో లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ పరిశ్రమల వృద్ధికి మరో ముందడుగు పడుతుందన్నారు.

# సుంకిశాల ప్రమాదం పైన రాహుల్ గాంధీకి పలు ప్రశ్నలు సంధించిన కేటీఆర్

హైదరాబాద్ : కోట్లాది రూపాయల నష్టం జరిగిన తర్వాత కూడా సుంకిశాల ప్రమాదాన్ని చిన్నదిగా చూపించే ప్రయత్నం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీచేస్తుందన్న కేటీఆర్ లోపభూయిష్టంగా పనులు చేసిన కాంట్రాక్టింగ్ ఏజెన్సీని బ్లాక్ లిస్ట్ చేయడానికి తెలంగాణ ప్రభుత్వాన్ని ఎవరు, ఎందుకు ఆపుతున్నారో చెప్పాలి




ఈ మొత్తం వ్యవహారంలో నిస్పాక్షికంగా విచారణ జరిగేలా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించేందుకు ఎందుకు వెనుకంజ వేస్తున్నది ఈ ప్రభుత్వమన్న కేటీఆర్ఈ మొత్తం ప్రమాదాన్ని చిన్నదిగా కప్పిపుచ్చే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారో, దీనికి బాధ్యులు ఎవరో తెలుపాలని రాహుల్ గాంధీని ప్రశ్నించిన కేటీఆర్

# వీధి కుక్కల దాడులు ఆందోళనకారం

## అయినా చర్యలు లేకపోవటం భాదాకరం
## మాజీ మంత్రి హరీశ్ రావు

రాష్ట్రంలో వీధి కుక్కల దాడులు విపరీతంగా పెరిగిపోతున్నప్పటికీ ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోకపోవడం అత్యంత దారుణమని మాజీ మంత్రి టీ. హరీష్ రావు అన్నారు.నిన్న ఒక్కరోజే వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో పసికందు మృతదేహాన్ని కుక్కలు పీక్కతినడం, హైదరాబాద్ శివారులోని నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలో మరో దివ్యాంగ చిన్నారి మర్మాంగాలపై కుక్కల దాడి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో నాలుగేళ్ల చిన్నారి కుక్కల దాడిలో గాయాలపై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి.. వంటి హృదయవిధారక ఘటనలు జరగటాన్ని చూసి కూడా ప్రభుత్వం చలించకపోవడం అమానవీయం. బతికున్న మనుషులను సైతం కుక్కలు చంపి పీక్కుతిన్న సంఘటనలు ప్రజల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. మరోవైపు చిన్నారులపై కుక్కల దాడులు నిత్యకృత్యం అవుతున్నాయి. రాష్ట్రంలో కుక్కల దాడుల్లో మనుషులు చనిపోవడం అనేది ఒక సాధారణ అంశంగా ప్రభుత్వం భావిస్తుండటం దుర్మార్గం. కుక్క కాటు కేసులు నమోదైన మొదట్లోనే తగిన చర్యలు తీసుకొని ఉంటే గడిచిన ఎనిమిది నెలల కాలంలో 343 కుక్కకాటు సంఘటనలు జరిగి ఉండేవి కావు. ఎంతో మంది ప్రాణాలు కోల్పోయేవారు కాదు.



రాష్ట్రంలో 3,79,156 వీధి కుక్కలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల హైకోర్టుకు తెలిపింది. కానీ వీటి సంఖ్య ఇంతకు రెట్టింపు ఉంటుంది అని ప్రజలు భావిస్తున్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలు నిలిపివేయడం వల్ల పారిశుధ్య నిర్వహణ పడకేసింది. చెత్తాచెదారం పేరుకుపోయిన ప్రాంతాల్లో వీధికుక్కల బెడద మరింత ఎక్కువైంది.మున్సిపల్ టౌన్లలో పురపాలక శాఖ వైఫల్యం వల్ల వీధి కుక్కల నియంత్రణ లేకుండా పోయింది. అంతే కాక సరైన నిధుల కేటాయింపు లేక కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్లు చేసే వ్యవస్థ కూడా అసలు సరిగా పనిచేయడం లేదు. దీనివల్ల వీధి కుక్కల సంతానం విపరీతంగా పెరిగిపోయింది.ఇప్పటికే పలుమార్లు హైకోర్టు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేసినా ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్ర వదలడం లేదు.ప్రభుత్వం వెంటనే కుక్కకాటు దాడులు అరికట్టే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలి. ఇప్పటివరకు జరిగిన కుక్కకాటు సంఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. (343 కుక్కకాటు ఘటనల వివరాలను అందిస్తున్నాం) ప్రాణాలు కోల్పోయిన వారికి, గాయపడిన వారికి నష్టపరిహారం చెల్లించాలి.ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా కుక్కకాటు బాధితులకు తక్షణ వైద్యం అందేలా చూడాలి, యాంటీ రేబీస్ మందులు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాలి. దీంతోపాటు వీధి కుక్కల నియంత్రణ కోసం సమగ్ర కార్యాచరణ అమలు చేయాలి. క్రమం తప్పకుండా మానిటర్ చేస్తూ సంఖ్య పెరగకుండా చూసుకోవాలని హరీశ్ రావు ఈ సందర్భంగా కోరారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net